నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023

ఎంచుకున్న లక్ష్యాన్ని ధైర్యంతో సాధించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎంచుకున్న లక్ష్యాన్ని ధైర్యంతో సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ విద్యార్థులకు సూచించారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొందుతున్న గ్రూప్ 2 , ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రద్ధతో , క్రమ శిక్షణతో మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని ధైర్యంతో సాధించాలని, కన్నవారి కలలు సకారం చేయాలన్నారు. ఉద్యోగ సాధనకు కొన్ని మెలకువలు, సలహాలు ఇచ్చారు.జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజ మాట్లాడుతూ.. తమ శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని, ఉద్యోగం పొందాలని సూచించారు. ప్రముఖ వక్త ఆజాద్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు వ్యాస రచనలో మెలకువలను నేర్పించారు. అదనపు కలెక్టర్ ఆజాద్ అహ్మద్‌ని సన్మానించారు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.కృష్ణ దయాసాగర్, అధ్యాపకులు, స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి దీవెనలు తీసుకున్న ఉమర్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ, కోఆప్షన్ సభ్యులు షరీఫా ఉమర్ జన్మదినం సందర్భంగా గురువారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి దీవెనలు తీసుకున్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కలిసి ఉన్న ఒక ఫోటో ఫీచర్‌ను ఆయన మంత్రికి అం దించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదిగి గజ్వేల్ ప్రజల మండల పొందాలని ఆయన ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలం గాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, బాలమల్లు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ తదితరులను కలిసి దీవెనలు తీసుకున్నారు.

సీఎంతో జగ్గారెడ్డి భేటీ



ప్రధానిని కాంగ్రెస్ ఎంపీలు కలిస్తే తప్పలేదు...

నేను సీఎంను కలిస్తే తప్పా అంటు జగ్గారెడ్డి ఎదురుదాడి

- కాంగ్రెస్ శిబిరంలో రాజకీయ రచ్చ
- మారుతోన్న సంగారెడ్డి నియోజకవర్గ రాజకీయాలు
- 'చింతా'కు అనారోగ్య సమస్యలు... బీఆర్ఎస్‌లో గట్టి అభ్యర్థి ఎవరనే చర్చ

> నిప్పు-ఉప్పు మాదిరి చిటపటలాడే కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సీఎం కేసీఆర్.. పాలునీళ్లలా కలిసిపోనున్నారా..? అంటే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వాళ్లిద్దరు భేటీ అవడంతో.. అవుననే చర్చ నడుస్తోంది. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమే కలిశానని జగ్గారెడ్డి ఎంత గట్టిగా చెప్పినా.. రాజకీయ ప్రాధాన్యత ఎదో ఉండి ఉంటుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబం పట్ల ఎంతో ఘాటైన విమర్శలు చేసిన జగ్గారెడ్డి ఏదాది కాలంగా కాస్త మెతక వైఖరి అనుసరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ పథకాలను అభినందిస్తూ మాట్లాదారు. మరో పక్క కాంగ్రెస్‌లో ఉంటునే రేవంత్‌రెడ్డిపై దిక్కార స్వరం విని పిస్తునూ వస్తున్నారు. ఈ రెండు పరిణామాల నేపథ్యంతో తూర్పు జగ్గారెడ్డి పార్టీ మార్పు అనేది ఉంటుందా..? అనే చర్చ నడుస్తోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గురువారం శాసన సభామావేశాల సందర్భంగా సీఎం కేసీఆర్‌తో సంగారెడ్డి ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న తూర్పు జగ్గారెడ్డి బేటీ అయ్యారు. ఒక ఎమ్మెల్యేగా సంగారెడ్డి నియోజవర్గ అభివృద్ధి పనుల కోసం సీఎంను కలవడం సర్వసాధారమైన విషయమే కానీ..! బేటీ తర్వాత జగ్గారెడ్డి చేసిన కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను నొక్కి చెబుతున్నాయి. బీజేపీకి చెందిన ప్రధాన మంత్రిని కాంగ్రెస్ ఎంపీలు డైరెక్టుగా చాటుమాటుగా కలిస్తే తప్పు లేదు కానీ..! తాను సీఎం కేసీఆర్‌ను కలవడం తప్పా అంటూ పరోక్షంగా కాంగ్రెస్‌లో తనకు నచ్చని రేవంత్‌రెడ్డి గ్రూపుపై ఎదురుదాడి చేశారు. ఈ వాక్యలతో జగ్గారెడ్డి రాజకీయంగా కీలక నిర్ణయమే తీసుకునే అవకాశముందనే చర్చ నడుస్తోంది. మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రోలైన్ వేయాలనే విషయం గురించి జగ్గారెడ్డి ఇప్పటికే పలుమార్లు ప్రస్తావించారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలకేమీ చేయలేకపోతున్నారు. అందుకే సీఎంను కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ లేఖ ఇచ్చి ఉంటారు. అంత వరకు బాగానే ఉన్నప్పటికీ మీడియా ముందు చేసిన కామెంట్స్ మాత్రం అందుకు భిన్నంగా ఉండడంతో కాంగ్రెస్ శిబిరంలో రాజకీయ దుమారం లేపుతోంది.

మారనున్న సంగారెడ్డి రాజకీయం...

సంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారనే ఆశక్తికరమైన చర్చ నడుస్తోంది. కాంగ్రెస్‌లో కీలక పదవిలో ఉన్నప్పటికీ స్వపక్షంలో విపక్షం అన్నట్లుగా ఉంటున్నారు. మరో పక్క మంత్రి హరీశ్‌రావును ఇటీవల పలుమార్లు కలిశారు. జనవరిలో జరిగిన జెడ్పీ సవేశంలో నియోజకవర్గ సమస్య గురించి మంత్రిని కలిసి లేఖ ఇచ్చారు. తాజాగా బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా సభలో మాట్లాడిన జగ్గారెడ్డి కేసీఆర్ కిట్, మెడికల్ కళాశాల మంజూరు ఇతర పథకాల్ని అభినందించారు. మూడు రోజుల వ్యవధిలోనే నేరుగా సీఎంతో బేటీ అయ్యారు. ఇవన్నీ రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా చింత ప్రభాకర్‌కే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఆయన ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఒక వేళ మరోకర్ని బరిలో దించాల్సి వస్తే ఎవరనేది బీఆర్ఎస్‌లో చర్చ నడుస్తుంది. డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న పులిమామిడి రాజు బీఆర్ఎస్‌ను వీడే అవకాశముందంటున్నారు. గెలుపు గుర్రాల వేటలో సంగారెడ్డిలో జగ్గారెడ్డియే మేలు అనుకుంటే బీఆర్ఎస్ టికెట్ ఆయనకే ఇస్తారేమో అనే చర్చ ఊపందుకుంది.

వాస్తు విద్యాపీఠంలో కలెక్టర్ పూజలు



నవతెలంగాణ-సంగారెడ్డి

మండలంలోని ఫసల్వాది గ్రామంలో గల శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠంలోని మహాశివరాత్రి సైకిత లింగార్చన మహోత్సవంలో కలెక్టర్ శరత్ గురువారం పాల్గొని.. గణపతి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఐసి మోహన్, ఆలయ వ్యవస్థాపకులు మహేశ్వర సిద్ధాంతి, లాడ మల్లేష్, భక్తులు తదితరులు పల్గొన్నారు.

మామిడిపల్లిలో ఆంజనేయ స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-కంది

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని.. విగ్రహాలకు, ధ్వజస్తంభానికి కొబ్బరి కాయలు కొట్టి పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రేమానందం, ఆలయ నిర్వహణ కమిటీ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ-కొండపాక

ప్రగతి భవన్ పేల్చి వేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం కుకునూర్ పల్లిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పరిపాలనా ప్రగతి భవనాన్ని బాంబులతో పేల్చివేయాలని మాట్లాడడం సరికాదన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత రాష్ట్రంలో పార్టీ రోజురోజుకు దిగజారి పోవడంతో మతిభ్రమించి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆయన పై తక్షణమే చర్యలు తీసుకొని అతని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ ఒక టెర్రరిస్టులా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారన్నారు. నిజమైన తెలంగాణవాదులు తెలంగాణకు మంచి జరగాలని కోరుకుంటారు కానీ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేన పోతున్నారన్నారు. మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్ చారి, మాత్ పల్లి సర్పంచ్ మైపాల్, మెదినిపూర్ సర్పంచ్ దశరథం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దముబారక్‌పూర్ సర్పంచ్ ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యంతో బాధపడుతున్న పెద్ద ముబారక్‌పూర్ సర్పంచ్ ఆసం దిగంబర్ (50) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిర్గాపూర్ ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలంలోని పెద్దముబారక్ గ్రామ ఆసం దిగంబర్ గత కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. కర్ణాటకలోని బీదర్ పట్టణంలో గల గుదిగే ఆసుపత్రిలో ఇటీవలే చికిత్సను సైతం తీసుకున్నారు. తరచూ అనారోగ్యానికి గురవుతుండడంతో ఇటీవలే సర్పంచ్ పదవికీ రాజీనామా చేసి ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున ఇంట్లోని దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఆసం నీలమ్మ ఫిర్యాదు మేరకు శవపంచినామా నిర్వహించారు. మృతదేహాన్ని ఖేడ్‌లోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి.. శవ పరీక్షల అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

వరి పంటలు ఎండుతున్నాయి..

-బేగంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతుల దర్నా



నవతెలంగాణ-బెజ్జంకి

వ్యవసాయ సాగుకు సమయ పాలన లేని విద్యుత్ సరఫరాతో వరిపంటలు ఎండుతున్నాయని అధికారులపై కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని బేగంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లక్ష్మీపూర్ గ్రామ రైతులు దర్నా చేపట్టగా కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. తెగుళ్ల సోకి నశించిపోయిన వరిపంటలను కాపాడుకోవడానికి రైతులు తంటాలు పడుతుంటే విద్యుత్ అధికారుల తీరువల్ల పంటలు ఎండిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలిగా మంజుల



నవతెలంగాణ-బెజ్జంకి

సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వ్యవహరిస్తున్న తీరుపై పలువురు సర్పంచులు అసంతృప్తితో రహస్యంగా బేటీ అయి మంతనాలు జరుపడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గురు వారం మండల కేంద్రంలో అయా గ్రామాల సర్పంచులు సమావేశమై నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ద్యావనపల్లి మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పలువురు సర్పంచులు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కృషి



నవతెలంగాణ-తొగుట

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాన్‌గల్ గ్రామంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డితో కలిసి రూ.10 లక్షల సీసీరోడ్డు పనుల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, పంచాయితీ కార్యదర్శి,వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా ఆర్టీసీ బంపర్ ఆఫర్



నవతెలంగాణ-నారాయణఖేడ్

శివరాత్రి సందర్భంగా ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. పెండ్లిళ్లకు, శుభకార్యాలకు 10 శాతం రాయితీతో బస్సులను అద్దెకు ఇవ్వ నున్నట్టు డి.ఎం మల్లేషయ్య తెలిపారు. మహాశివరాత్రి సంద ర్భంగా నారాయణఖేడ్ నుంచి ఏడుపాయలకు 6, బోడు మెట్పల్లి నుండి 6, (జే)శంకరంపేట్ నుంచి కొప్పల్‌కు 3 బస్సులను నడపనున్నట్టు తెలియజేశారు. 16వ తేదీ నుంచి 22వ తారీకు వరకు ఈ స్పెషల్ బస్సులు నడుస్తాయన్నారు. చుట్టు పక్కలు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. సహాయక మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నలభై మంది ఒకే దగ్గర ఉంటే.. అక్కడికే బస్సును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. బస్సుల బుకింగ్ కోసం9441071134, 9182969302, 9949939489 లను సంప్రదించాలన్నారు. అకౌంటెంట్ చందు, మార్కె టింగ్ సెల్ ఇన్చార్జి పాండు, బోరిగి శంకర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- మెదక్ కలెక్టర్ రాజర్షి షా
- వివరాలు లేకపోవడంతో ఎంపీఓపై ఆగ్రహం



నవతెలంగాణ -పాపన్నపేట

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 100 రోజుల్లో నాలుగు లక్షల 70 వేల మందికి కంటి పరీక్షలు చేయాలని నిర్ణయించావ న్నారు. అందులో భాగంగా 40 టీంలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో క్యాంపులు అనుకున్న రీతిలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇక మండల కేంద్రమైన పాపన్నపేటలో 3100 మందికి కంటి పరీక్షలు చేయాలని నిర్ణయించా మన్నారు. ప్రతిరోజు 200 మందికి పరీక్షలు కొనసాగుతు న్నాయని.. సంబంధిత సిబ్బంది పనితీరు బాగుందని వెల్లడించారు. ఎవరైనా కంటి చూపు లోపం ఉంటే వెంటనే ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 17 నుంచి 18 ఏండ్ల వయసు గల యువకుల వివరాలు ఇవ్వా లని స్థానిక ఎంపీఓ లక్ష్మీకాంతరెడ్డిని ఆదేశించారు. అన్ని గ్రామాల వివరాలు లేవని ఆయన సమాధానం చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సాయంత్రం కల్లా అన్ని గ్రామాల వివరాలు ఇవ్వాలని లేకుంటే చర్యలు తీసుకుం టానని హెచ్చరించారు. అనంతరం నేరుగా పాపన్నపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న నర్సరీ వద్దకు వెళ్లి మొక్కలను పరిశీలించారు. మొక్కల పెంపకం బాగుందని ఎండి పోయిన మొక్కలు తానే నూతనంగా మొక్కలు నాటాల్సి ందిగా ఆయన సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మండల ప్రత్యేక అధికారి భీమయ్య సిహెచ్‌ఓ చందర్ , కోఆప్షన్ సభ్యులు గౌస్, ఉప సర్పంచ్ బాలరాజు, ఎంపీడీవో జగదీశ్వర చారి, ఎంపీఓ లక్ష్మీకాం తరెడ్డి, కార్యదర్శి నయీమ్, తదితరులున్నారు..

కంటి వెలుగు శిబిరాలను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

దృష్టి లోపాలను నివారించాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం సందర్శించారు. సంగారెడ్డి లోని ఇంద్ర నగర్ పీహెచ్సీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరాల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. ఏ విధంగా నమోదు చేస్తున్నారన్నది, అదే విధంగా కంటి పరీక్షలు చేసుకుంటున్న మహిళలను పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉన్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరానికి వచ్చే వారికి మెరుగైన సేవలం దించాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం 250 మదికి కంటి పరీక్షలు చేయాలని, బాగా చూడాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు చేయిం చుకున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఇక్కడ కంటి పరీక్షలు చేస్తున్నట్లు ఎవరు చెప్పారు? ఎలా చూస్తున్నారు అంటూ అడిగారు. ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ ఇంటికి వచ్చి చెప్పారని, ఈరోజు వచ్చి చూపించుకున్నానని కలెక్టర్‌కు తెలిపారు. పైసలు లేకుండా ఫ్రీగా మంచిగా చూస్తున్నారని, తనకు దూరం చూపు కు సంబంధించిన అద్దాలు అవసరమని చెప్పారని,వారంలోగా అద్దాలు రాగానే ఇస్తారని చెప్పినట్లు తెలిపింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా ఇతరులను ప్రోత్సహించాలని కలెక్టర్ వారికి సూచించారు. కలెక్టర్ వెంట డా.శశాంక్ ఉన్నారు.

వీర శైవలింగాయత్‌లను ఓబీసీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్ శ్రీ హంసరాజ్ గంగ రాజ్ అహీర్‌ను కలిసి వీర శైవలింగాయత్‌లను ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం అందజేశారు. సామాజికంగా ఆర్థికంగా ఎన్నో ఏండ్ల నుంచి వెనుకబడిన వీర శైవలింగాయత్లను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. శ్రీ చంద్రశేఖర్ మాజీ మంత్రి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంజయ్ గనాటి, రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడ సంగప్ప, జగిత్యాల జిల్లా ఇన్చార్జ చంద్రశేఖర్, మెదక్ పార్ల మెంట కో కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, బీజేపీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవబాద్ జగన్నాథ్, మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సంగారెడ్డి పట్టణాధ్యక్షులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం నెపంతో..

నా భర్తను పోలీసులు చితకబాదారు

- చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు
- మాకు న్యాయం చేయాలి
- మెదక్ పట్టణానికి చెందిన ఓ మహిళ వేడుకోలు





నవతెలంగాణ-మెదక్‌రూరల్

'దొంగతనం చేశాడనే అభియోగంతో నా భర్తను పోలీసులు విచక్షణారహితంగా చితకబాదారు. ఇప్పుడు ఆయన తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు.' అంటూ మెదక్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ తన గోడు వెల్లబోసుకున్న ఘటన గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణం అరబ్‌గల్లికి చెందిన ఓ మహిళ మెడలో నుంచి బంగారం దొంగలించినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు సీసీ కెమెరా పుటేజీని పరిశీ లించగా.. హైదరాబాద్‌లో పని చేసుకునే స్థానిక మెదక్ పట్టణం పిట్లం బేస్ వీధికి చెందిన మహమ్మద్ ఖదర్ ఖాన్‌పై అనుమానం కలిగింది. దీంతో అతడిని గతనెల 29న పోలీ సులు విచార ణ పేరుతో స్టేషన్‌కు తీసుకెళ్లి ఇష్టారీతిగా లాఠీ ఝులిపించారు. ఐదు రోజుల విచారణ తరువాత ఈనెల 2న వదిలిపెట్టారు. కాగా బాధితుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండడంతో కుటుంబ సభ్యులు మెదక్ జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు ఇష్టారీతన కొట్టడం తోనే తన భర్త కిడ్నీలు దెబ్బతిన్నాయని, చేతులు పనిచేయడం లేదని బాధితుడి భార్య సిద్దేశ్వరి ఆరోపించింది. ఎలాంటి తప్పు చేయకున్నా హైదరాబాద్‌లో పనిచేసుకునే తన భర్తను పోలీసులు అకారణంగా చితకబాదారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం తన భర్త పరిస్తితి విషమంగా ఉందని, ఈ విషయంలో పోలీసు ఉన్నతాధి కారులు విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 6న కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



గజ్వేల్



నారాయణఖేడ్

నవతెలంగాణ-గజ్వేల్

పేదలందరికీ 120 గజాల స్థలం, స్థలం ఉన్న వారికి ఆర్థికంగా ఐదు లక్షలు రూపాయలు సాయం చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ప్రజా సంఘాల ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఆర్థిక సహాయం అందించాలని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతి ఇచ్చి మరల వెళ్లకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఆయన ఖండించారు. ఉదయం 6 గంటలకు ఇంటి వద్దకు వచ్చి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో అప్రజాస్వామికి వాతావరణం ఉన్నదన్నారు. గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించకుండా అనర్హులను జాబితాలో చేర్చి పేదలందరికీ ఇల్లు లేకుండా చేయడం కోసం, కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. వెంటనే ఇండ్లు లేని పేదలందరిని సర్వే నిర్వహించి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి : పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొనకుండా ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పేదల ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేశర న్నారు. ఈ కార్యక్రమానికి బయలుదేరిన సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులను సంగారెడ్డి, సదాశివపేట, జహీరా బాద్, నారాయణఖేడ్‌లో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం సరికాదన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సాక్షిగా పేద లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, స్థలమున్నవారికి మూడు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన హామీల అమలు కోసం అడుగుతుంటే అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. వెంటనే అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ స్థలమున్నవారికి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని.. ఇచ్చేదాకా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరాటం ఆగదన్నారు.

కొండపాక : ఇండ్లు,ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకొని ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య అన్నారు. రాష్ట్రంలో నిరసన తెలియజేసే హక్కు లేకుండాచేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వమిచ్చిన హామీలే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహి స్తుంటే రాత్రికి రాత్రి వచ్చి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిం చారు. ఎంత ఆనచాలని చూస్తే అంత పోరాటాలు లేస్తాయన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలముండి ఇల్లు నిర్మించుకుందాం అనుకునే అర్హులకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని అన్నారు.

నారాయణఖేడ్ : ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న ధర్నాలో పాల్గొనకుండా సీపీఐ(ఎం), సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) ఖేడ్ ఏరియా కన్వీనర్ చిరంజీవి ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శంకర్ విటల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలి



నవతెలంగాణ-సంగారెడ్డి


బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని చరమగీతం పాడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జయ రెడ్డి అన్నారు. సంగారెడ్డి మండలంలోని ఇరిగిపల్లి గ్రామంలో పార్టీ మండలాధ్యక్షులు బుచ్చిరాములు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'హత్ సే హత్ అభియాన్ యాత్రలో ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జయరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజల సమస్య లను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం జయ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజల్లో ఎండగట్టడం కోసం హత్ సే హత్ అభియాన్ యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్‌తోనే బీఆర్ఎస్ పాలన అంతం సాధ్యమన్నారు. సంగారెడ్డి ఎంపీపీ లావణ్య దుర్గేష్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, రఘు, రామ్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకుడు నవీన్‌కుమార్, సంగారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-కొండాపూర్

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు, రేపు(10, 11 తేదీల్లో) హైదరాబాద్‌లో చేపటనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం వీవోఏల మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించి.. ఐకేపీ ఏపీఎంకి వినతిపత్రం అందజేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వారికి రూ.3,900 గౌరవ వేతనం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. శ్రీనిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘంతో సంబంధం లేకుండా వీవోఏలకే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి వీవోఏల సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకో వాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలను నిర్వహిస్తామన్నారు. కాగా ఈ మహాధర్నాలో మండల వీవోఏలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వీవోఏల మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు, లక్ష్మీ, అశ్విని, సునీత, కల్పన, శివాజీ తదితరులున్నారు.



శిథిలావస్థ పాఠశాలల భవనాలు తొలగింపు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన పాఠశాలల భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణాలు చేపడుతున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో జే కే ఫెన్నార్ సంస్థ సహకారంతో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల తరగతి గదులను గురువారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోపు పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగరి అశోక్, జేకే ఫెన్నార్ సంస్థ ప్రతినిధులు సర్వేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్‌లను ఓబీసీలోకి చేర్చాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

లింగాయత్ లను ఓబీసీలోకి చేర్చాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్ హన్స్‌రాజ్ గంగారాంని ఎంపీ. బీబీ పాటిల్ గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వీర శైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చాలని ప్రతిపాదన పెట్టి ఏండ్లు గడుస్తున్నదన్నారు. నేటికీ కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తలేదని, ఎలాగైనా ఈసారి ఓబీసీలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్. రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్, ఆత్మకూర్ నాగేష్, రాయికోడ్ జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు చౌకంపల్లి శివ కుమార్, మధు శేఖర్, మాజీ ఎంపీపీ శివశంకర్ పాటిల్, సిద్దేశ్వర్, జగదీశ్వర్, రామకృష్ణ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని ముద్దాయిపేట గ్రామంలో నిర్వహి స్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ గాయత్రీ దేవి గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్క రూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలతోపాటు అవసరమైన వారికి అద్దాలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తారన్నార న్నారు. డాక్టర్ లావణ్య నైముద్దీన్, కంటి వైద్య నిపుణులు సాయి కిరణ్, సుకు మార్, ఏఎన్ఎం మంజుల, శ్రీనివాస్, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



గొర్రెగట్టు నూతన ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గొర్రెగట్టు గ్రామంలో నూతనంగా నిర్మించిన సంగమేశ్వర ఆలయంలో గురువారం ఆందోల్ ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్ కుమార్, శశికు మార్ సర్పంచ్ వీరమణి, యువత నాయకులు ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఛాయ్ తాగి వస్తానని బయటికెళ్లి.. వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-ఝరాసంగం

ఛాయ్ తాగి వస్తానని ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. ఈదులపల్లి గ్రామానికి చెందిన తుల్జయ్య (80) బుధవారం రోజున ఛాయ్ తాగి వస్తానని ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుమారుడు చాకలి పండరి గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అల్గోల్ అడవిలో అనుమానాస్పదంగా మహిళా మృతదేహం



నవతెలంగాణ-జహీరాబాద్

దిడిగి గ్రామ అటవీ ప్రాంతంలో ఓ గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైనట్టు జహీరాబాద్ సిఐ తోట భూపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మూడు గంటల సమయంలో ఫారెస్ట్ అధికారి ఇనాయత్ అలీ.. అడవిలో మహిళా మృతదేహం ఉన్నట్టు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. మృతురాలి వయస్సు 35 నుండి 45 ఏండ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. శరీరంపై బ్లూ రంగు బ్లౌజ్, బ్లాక్ రెడ్ చీర ఉన్నాయన్నారు. సదరు మహిళ అడ్డా కూలీగా ఉన్నట్టు అను మాని స్తు_న్నారు. ఆమెను ఇక్కడికి తీసుకొచ్చి హత్య చేశారా? ఎవరు తీసుకొ చ్చారన్న కోణం లో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని జహీరాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచామన్నారు. ఎవరైనా గుర్తుపడితే పోలీసులను సంప్రదించాలన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్



న్యామతాబాద్, హద్నూర్, ముంగి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నర్సరీ మొక్కల పెంపకం ఏలా ఉందో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి పనులను మరింత వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సెక్రటరీలు అరుణ, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పేదింటికి ఎంపీపీ రవీందర్ సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తంమాలి అనసూయ అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులకు గురువారం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎనగండ్ల నరేందర్, వెంకటేష్, వడ్ల నరేష్ చారి, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 15ను సెలవు దినంగా ప్రకటించాలని బంజారా బేరి గిరిజన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వట్‌పల్లిలో గురువారం గిరిజన బంజర బేరి నాయకుల సమావేశం నిర్వహించి మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాల, వర్గాల వారికి సమన్యాయం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. మంచిర్యాల తాండా సర్పంచ్ డీప్లా నాయక్, సుభాష్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం నియోజకవర్గ నూతన యువత అధ్యక్షుడిగా సోమశేఖర్ యాదవ్



నవతెలంగాణ-సదాశివాపేట

కురుమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గ యువత అధ్యక్షుడుగా కొత్తగొల్ల సోమశేఖర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బూరుగడ్డ పుష్పనగేష్ కురుమ, చేర్యాల ఆంజనేయులు, చేర్యాల రాములు, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తాటిపల్లి పాండు, అడ్వకేట్ బాగన్న, అడ్వకేట్ ఖన్నా, గోకుల్ కృష్ణ కాలువగడ్డ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ధర్నాకు వెళ్లకుండా అరెస్టులు చేయడం సరికాదు
- వెంటనే అందరినీ విడుదల చేయాలి
- ప్రజాసంఘాల నాయకులు

పేదలకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొనకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని పలువురు నాయకులు ఖండించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.









నవతెలంగాణ-సంగారెడ్డి

ఇందిరా పార్కు వద్ద నిర్వహి స్తున్న ధర్నాకు తరలి వెళ్తున్న పేదలను, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహులు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు లక్షల కోట్ల ప్రజాధనంతో ఆఫీసులు, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రజలకు గుడిసెకు జాగా అడిగితే ఖర్కశంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, పేదలందరికీ ఇంటి జాగలు ఇవ్వాలని కోరారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

డబల్ బెడ్ రూమ్, ఇల్లు ఇండ్ల స్థలాలను అడిగితే అరెస్టులు చేస్తారా? అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి అన్నారు. సంగారెడ్డిలో నిరుపేదలకు ఇల్లు రాకుండా అధికార పార్టీ నాయకులకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ వచ్చాయని ఆరోపించారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అసలైన అర్హులకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలం దరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. లేని యెడల ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

అమీన్‌పూర్ : మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, సుల్తాన్పూర్ గ్రామములో పట్టాలు ఉన్న వారికి పొజిషన్ చూపించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాలో అమీన్పూర్ మున్సిపాలిటీ, సుల్తాన్పూర్ నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపాల్టీలో వేలాదిమంది మట్టి పనివాళ్ళు, భవన కార్మికులు, పెయింటర్స్, ఇంటి పని వారు, షాపు వర్కర్స్, డ్రైవర్స్, హమాలీ, ఫుట్‌పాత్ వర్కర్స్. పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు ఉన్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోవడంతో నిత్యాసర సరకులు, ఇంటి అద్దెలు, పిల్లల స్కూలు ఫీజులు చెల్లించలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సుల్తాన్పూర్ గ్రామంలో గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇంటి పట్టాలు పొందిన వారికి సర్వేనెంబర్ 381లో పొజిషన్ చూపించాలన్నారు. ప్రజలు అసహనంతో ఉన్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే ఐక్య పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. యాదయ్య, ఆంజనేయులు ,శ్రీనివాస్ ,శ్యామయ్య, మంగళ యాదయ్య ,రాజమణి, ఫైదా బేగం ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : ధర్నాకు వెళ్తున్న పేదలను, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సదాశివపేట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు లక్షల కోట్ల ప్రజాధనంతో ఆఫీసులు, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రజలకు గుడిసెకు స్థలాలు అడిగితే కఠినంగా వ్యవహరిస్తున్నారని మండిపడింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.



బొల్లారం, బొంతపల్లి పారిశ్రామిక వాడల్లో ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి

- మంత్రి హరీశ్‌రావుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య బహిరంగ లేఖ

నవతెలంగాణ-సంగారెడ్డి

బొల్లారం, బొంతపల్లి పారిశ్రామిక వాడల్లో ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి హరీశ్‌రావుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య గురువారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. బొల్లారం, బొంతపల్లి, ఖాజీపల్లి మూడు పారిశ్రామిక వాడల్లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో తీవ్రమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో వందల పరిశ్రమలు ఉన్నాయని.. 50వేల మందికి పైన కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే ఫైర్ స్టేషన్ దగ్గర లేకపోవడంతో తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈనెల రోజుల్లోనే నాలుగు పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగాయన్నారు. పైలాన్ పరిశ్రమలో ప్రమాదం జరిగి ముగ్గురు మృతి చెందారని, లీ ఫార్మాలో ఒకరు గాయపడ్డారన్నారు. అంతేకాకుండా కేకులే పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగిందని, ఎస్ఎంఎస్ పరిశ్రమలో రియాక్టర్ పేలిందన్నారు. ప్రమాదం జరిగితే పటాన్చెరు, నర్సాపూర్, జీడిమెట్ల నుంచి ఫైర్ ఇంజన్లు రావాల్సి వస్తున్నదన్నారు. 20 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చేసరికి ఇక్కడ కాళీ బూడిద అవుతున్నదన్నారు. కావున వెంటనే బొల్లారం, బొంతపల్లి లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ లేఖను ట్విట్టర్, వాట్సాప్ ద్వారా మంత్రికి పంపినట్టు తెలిపారు.

కార్పొరేట్‌కు దీటుగా మైనార్టీ గురుకులాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ముస్లిం మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో మైనారిటీ గురుకుల పాఠశాలలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనారిటీ గురుకుల పాఠశాల అడ్మిషన్ల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పటాన్‌చెరు పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 15వ తేదీ లోపు tmreis.telanagana.gov.inద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐదో తరగతిలో మైనారిటీల కోసం 60 సీట్లు, నాన్ మైనారిటీ విద్యార్థుల కోసం 20 సీట్లు కేటాయించారన్నారు. మొదట దరఖాస్తు చేస్తున్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని పాఠశాల ప్రిన్సిపల్ హనుమర్లిన్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, బీఆర్ఎస్ పటాన్‌చెరు మండల అధ్యక్షులు పాండు, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

కొండెంగల దాడులు.. భయాందోళనలో ప్రజలు

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలో ఏదో ఒక చోట నిత్యం కొండెంగల దాడులు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆవరణలో రాయికోడ్ మండలంలోని యూసుఫ్ పూర్ గ్రామానికి చెందిన యధుల్ల వ్యక్తిపై కొండెంగలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బుధవారం రోజున గిన్నెపల్లి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి అనే వ్యక్తికి చేతిపై కరిచి గాయపరిచాయి. దీంతో అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. మెరుగైన చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యాధికారులు రిఫర్ చేశారు. కాగా ఈ విషయమై ఫారెస్ట్ అధికారులను నవతెలంగాణ వివరణ కోరగా.. కొండెంగలు క్రూరమైన మృగాలు కావు కాబట్టి వాటిని షూట్ చేసే అనుమతులు



(ఫైల్)

తమకు ఉండవని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీకి వివరించాలని బదులిచ్చారు. ఝరాసంగం పంచాయతీ అధికారులు వలల సాయంతో వాటిని బంధించేందుకు గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలు, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గ్రామ ప్రజలకు అప్రమత్తం చేసి జాగ్రత్తగా ఉండాలని చెప్పినట్టు స్థానిక ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు.

రేజింతల్‌లో సందడిగా సంకట చతుర్థి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరొందిన రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో గురువారం సంకట చతుర్థి సందడిగా సాగింది. ప్రతీ నెలా పౌర్ణమీ తర్వాత సంకట చతుర్థిని ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తుంటారు. కాగా సంకట చతుర్థితని పవిత్రమైన రోజుగా భావించి సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. గురువారం కూడా ఉదయం నుంచే ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ఉదయాన్నే గరక పూలు, ప ండ్లు అభిషేకాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. అయితే ఈ ఆలయానికి సంకట చతుర్థి రోజున ప్రత్యేక బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని భక్తులు వాపోతున్నారు. అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెంటనే వారు స్పందించి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ఎమ్మెల్యే చొరవతో అదబిహాల్‌కు మరమ్మత్తులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో శిదిలావస్థలో ఉన్న 'ఉర్దూ అదబి హాల్'ను జహీరాబాద్ శాసనసభ్యులు కే మాణిక్ రావు చొరవతో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు సయ్యద్ మోహియుద్దీన్ ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మహమ్మద్ మయోద్దీన్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ గురువారం మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి శిథిలావస్థలో ఉన్న ఉర్దూ హాల్‌కు గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే కే.మాణిక్ రావు చొరవ తీసుకుని ఈ హాల్‌కు మరమ్మతులు చేయించారన్నారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు, అసిస్టెంట్ కార్యదర్శి అజహర్, ఇన్సఫ్ కమిటీ జిల్లా అధ్యక్షులు అశ్ఫక్, అబ్దుల్ మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.



రేపటి నుంచి చాల్కీలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి ఎక్స్ రోడ్డు దగ్గర సబ్ స్టేషన్ పక్కన రేపటి(శనివారం) నుంచి 'ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రూ.2,500 ఎంట్రీ ఫీజు చెల్లించి టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చు అన్నారు. కాగా ఈ టోర్నమెంట్‌కు స్పాన్సర్‌గా అశోక్ యాదవ్ మొదటి బహుమతికి రూ.లక్ష, రెండో బహుమతికి రూ.50వేలు ఇవ్వనున్నారు. సమీప గ్రామ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అఖిల్, ప్రతాప్, ప్రసన్న తెలిపారు.

సీఏంఏపీని సందర్శించిన గీతం ఫార్మసీ విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పరిశ్రమ-విద్యా సంస్థ సమన్వయంలో భాగంగా, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (ఎస్ఓపీ) విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ (సీఎస్ఐఆర్-సీఏంఏపీ)ని సందర్శించారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్ మార్గదర్శనంలో డాక్టర్ ఎం.విన్యాస్ ఏర్పాటు చేసిన ఈ విద్యా పర్యటనలో దాదాపు 80 మంది విద్యార్థులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ శాస్త్రవేత్తలు తమ తోటలోని వివిధ ఔషధ మొక్కల గురించి విద్యార్థులకు వివరించారు. వారు ప్రధానంగా నిమ్మగడ్డి, సిట్రోనెల్లా, వెటివర్ గడ్డి, అశ్వగంధ, సెన్నా, కల్మేఘ్, మెంత, సరస్వతి, బ్రాహ్మి, గిలోయ్, మలబార్ నట్, రౌవోల్ఫియా వంటి పలు ఔషధ మొక్కల విశేషాలు, వారి ప్రాముఖ్యతలను తెలియజేశారు. తమ తోటలో పెరుగుతున్న మొక్కల జాతులు, వన మూలికలు, తీగలు, వాటిని పెంచే పద్ధతులను శాస్త్రవేత్త డాక్టర్ జ్ఞానేశ విద్యార్థులకు వివరించారు. సీఐఎంఏపీ ప్రయోగశాలల్లోని ఆధునిక పరికరాలు, క్లీవెంజర్ ఉపకరణం, సాక్స్ లెట్ ఎక్స్ ట్రాక్టర్, గ్యాస్ క్రోమాటోగ్రఫీ, మాస్ స్పెక్ట్రోస్కోపీ (జీఎస్-ఎంఎస్), హై-పెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్పీఎల్సీ), సుగంధ నూనెలను వెలికితీసే సాంకేతికతల గురించి మరో శాస్త్రవేత్త డాక్టర్ సత్య శ్రీనివాస్ విశదీకరించారు. కాగా, డిస్టిలేషన్ యూనిట్ల గురించి, సుగంధ మొక్కల నుంచి నూనె వెలికి తీసే వివిధ పద్ధతులను శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ బాబు తెలి పారు. ఫార్మసీ విద్యార్థులు శాస్త్రవేత్తలను అడిగి పలు సందే హాలను నివృత్తి చేసుకున్నారు. ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ విన్యాస్, డాక్టర్ జితేంద్ర పటేల్ తదితరులు శాస్త్రవేత్తలతో సంభాషించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికను అందజేశారు.

'తల గాయం'పై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ తల గాయం అవగాహన దినోత్సవం (మార్చి 20)ను పురస్కరించుకొని రేపు(శనివారం) సాయంత్రం 5 గంటల నుంచి 9 గంటల వరకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ ప్రఖ్యాత విద్వాంసులు శ్రీ వాసుదేవన్ బృందం ద్వారా శాస్త్రీయ సంగీత కచేరీ, లఘు చిత్రం ప్రద ర్శన.. అలాగే 'తల గాయంపై అవగాహన' కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్టు హెూప్ న్యూరో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మోటారు వాహన ప్రమాదాలు, భౌతికదాడులు, క్రీడలకు సంబంధించిన ప్రమాదాలు, తలకు గాయం యొక్క వివిధ రకాలు ఏమిటి? దానిపైన వివరంగా తెలి యజేస్తారన్నారు. ప్రపంచ తల గాయం అవగాహన దినోత్స వం (మార్చి 20)ను పురస్కరించుకొని అవగాహన కోసం జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ రైడ్ కార్యక్రమం ద్వారా 500 హెల్మెట్లు ఉచితంగా ఇవ్వడమే కాక కాలేజీలో విద్యార్థులకు లఘుచిత్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తులు, విద్యావం తులు పాల్గొంటారన్నారు. ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలు





నవతెలంగాణ-మునిపల్లి

పీఆర్టీయూ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన మునిపల్లిలో గురువారం పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం వ్యవస్థాపకులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాండు రంగారెడ్డి, బాలమణిలను సన్మానించారు. మల్లికార్జునపల్లి పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలు, ఇతర రాత సామాగ్రి పంపిణి చేసారు. పీఆర్టీయూ మండలాధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, సంగమేశ్వర్, సంఘం ప్రతినిధులు రాజేశ్వర్, సుజాఉద్దీన్, సిద్దేశ్వర్, మహేందర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మండల వనరుల కేంద్రం దగ్గర పీఆర్టీయూ టీఎస్ మండలాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ పీఆర్టీయూ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ప్రదానోపాధ్యాయుడు అంబటి విశ్వనాథంను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. పీఆర్టీయూ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయుల సౌకర్యాలు కోసం ఎంతో పోరాడిందన్నారు. అలాగే త్వరలో జరగబోయే రంగా రెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానానికి జరగబోయే ఎన్నికలలో పీఆర్టీయూ టీఎస్ అధికార అభ్యర్థి గుర్రం. చెన్నకేశవరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తుకారాం, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు విజయకుమార్, డా.పొత్రు. రామకృష్ణ, దయానంద్, శ్రీకాంత్, నారాయణరావు, రాంరెడ్డి, సురేందర్, అక్బర్, విజయరావు, సామ్యూల్, శ్రీనివాస్, కాన్షిరాం డా.పూర్ణ కృష్ణ, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల పట్ల యువత దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

క్రీడల పట్ల యువత ప్రత్యేక దృష్టి సారిస్తే మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చునని కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన యువకులకు వీవీఆర్ ఫౌండేషన్ తరపున ఉచితంగా వాలీబాల్ కిట్లను గురువారం అందజేశారు. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న కాలనీ యువకులను అభినందించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడా స్ఫూర్తిని చాటేలా క్రీడలను ఆడాలన్నారు. కిట్లను అందజేసిన నాయకుడికి కాలనీ యువకులు ధన్యవాదాలు తెలిపారు.స్థానిక నాయకులు దిననాథ్, రాజారామ్ గమన్, రవితేజ, కాలనీ యువకులు సాయి, మహేష్, శివ, గోపి, కిరణ్, ఈశ్వర్, అమన్, రాఖీ, చందు, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.





సీఐటీయూ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూంలను అందించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూంలను అందజేయాలని సీఐటీయూ గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు రాష్ట్ర వ్యాపితంగా ఇచ్చిన పిలుపు మేరకు ధర్నాకు తరలివెల్లకుండా పోలీసులు గురువారం ఉదయం సీఐటీయూ నాయకులు ఆసిఫ్‌ను అదుపుతోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీని డబుల్ ఇండ్లను ఇచ్చి నెరవేర్చాలన్నారు. ధర్నాకు వెల్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు.

ఫిర్యాదు దారులకు బాసటగా నిలవాలి

ప్రజల సమస్యలను పరిష్కరించాలి
పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ప్రియదర్శిని



నవతెలంగాణ-వెల్దుర్తి : పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో పోలీసులు నవ్వుతూ పలకరించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలను గౌరవించి వారు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రజలకు భరోసా కల్పించేలా పోలీసులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో జిల్లాలోనే తక్కువగా కేసులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్సై మధుసూదన్ గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను తప్పకుండా పాటించాలని ఈఎంఆర్ఐ డీఎస్పి చంద్రబాను పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో డీఎస్పి చంద్రబాను ఆధ్వర్యంలో సీఐ శ్రీధర్‌తో పాటు పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ రోడ్డుపై వాహనాన్ని నడిపేటప్పుడు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. ఒక వేళ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయాల పాలైన వారితో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉండే వారికి చేయాల్సిన ప్రథమ చికిత్సపై ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు చేసి చూపించారు. సీపీఆర్ విదానం అంటే ఏ విధంగా ఉంటుందోనని చేసి చూపారు. ఈ కార్యక్రమంలో రంగాయిపల్లి పాఠశాల విద్యార్థులు, ఐటీఐ విద్యార్థులు, ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు, జీఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి
నవతెలంగాణ-చిన్న శంకంపేట



మద్యం సేవించి వాహనాలు నడపి ప్రమాదాలకు గురి కావద్దని తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి సూచించారు. మండల పరిధిలోని సంగయ్య పల్లిలో గురువారం సాయంత్రం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఎలాంటి గుర్తింపు పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను చూపిస్తే తిరిగి వాహనాలను ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలను వీధిన పడవేయద్దని సూచించారు. ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజల కోసమే పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. సైబర్ నేరగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత పెడదారి పట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి, చిన్న శంకరంపేట ఎస్సై సుభాష్ గౌడ్, రామాయంపేట సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మాధవానంద సరస్వతి స్వామి
నవతెలంగాణ-కౌడిపల్లి



ప్రాచీన దేవాలయాల నిర్మాణాల పునరుద్ధరణకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషి చేయడంతో ఆలయాలకు కొత్త శోభ వస్తుందని మాధవానంద స్వామి స్పష్టం చేశారు. గురువారం కౌడిపల్లిలోని పోచమ్మ, శివాలయం, హనుమాన్ దేవాలయంతో పాటు పలు దేవాలయాలను మాధవానంద స్వామి దర్శించారు. పురాతన ఆలయాల నిర్మాణం గొప్ప విషయమని, దీంతో గ్రామంలో ప్రశాంతత నెలకొంటుందన్నారు. ప్రతిరోజు ఆలయాల్లో నిత్య పూజలు చేయడం వల్ల శుద్ధి జరుగుతుందన్నారు. మార్చి 8, 9, 10 తేదీలలో ప్రతిష్టాపన వార్షికోత్సవ ఉత్సవాలు జరుగుతాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిన్న చిన్న రెడ్డి, ఎంపీటీసీ శివాంజనేయులు, గ్రామ పెద్దలు అంపటి సత్యనారాయణ, మోతిలాల్ గౌడ్, రాజు గుప్తా, దర్జీ రామచంద్రం, బర్లకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈలు ప్రభాకర్ మధుబాబు, డీఈ అమరేశ్వర్, నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బోర్ మోటార్‌ను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట



రైతులకు ఉచిత కరెంటును అందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం సోముల తండ గ్రామపంచాయతీ పరిధిలో గల దేశ్య తండలో గురువారం బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ వైకుంతధామం, నర్సరీ ప్లాంటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా వచ్చిన నీరు, అలాగే ట్యాంకర్ల ద్వారా అందించినా సరిపోకపోవడంతో స్థానిక సర్పంచి బోరు మోటర్ కావాలని కోరగా, మండల్ పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను, మాజీ ఉపసర్పంచ్ సంగ్య, హరిలాల్, సీమన్, శంకర్, రమేష్, పంతుల్య, చందర్, ఉమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

వన సంరక్షణ మన సంరక్షణ

నవతెలంగాణ-టేక్మాల్



వన సంరక్షణ మనందరి సంరక్షణ అని ఎంపీడీవో భారతి అన్నారు. గురువారం సాలోజ్‌పల్లి గ్రామంలో వన సంరక్షణ నర్సరీని సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడారు. చెట్లను కాపాడితే అవి మనలను కాపాడతాయని ఆమె అన్నారు. చెట్లు నాటాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలు భావితరాలకు వృక్ష సంపదను ఇస్తాయని చెప్పారు. చెట్లు ఉంటేనే క్షేమం లేకుంటే క్షామమన్నారు. అడవులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. చెట్ల పెంపకం కోసం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అనేక నిధులను మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే పండ్ల చెట్లను పెంచాల్సిన బాధ్యత వన నిర్వాహకుల పైన ఉందన్నారు. ఏపీఓ పగులు, టెక్నికల్ అసిస్టెంట్ గంగారం లక్ష్మయ్య, నర్సరీ నిర్వాహకులు ఈర్షతులు ఉన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ 1 కోటి 8 లక్షల 62 వేలు

నవ తెలంగాణ-కొమురవెల్లి



శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఖజానాకు భక్తులు వేసిన కానుకలతో 29 రోజులలో హుండీల ద్వారా రూ 1,08,62,138 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలజీ తెలిపారు. గురువారం స్వామి వారి ఆలయ ముఖ మండపంలో హుండీలనూ సిద్దిపేట డివిజన్ ఇన్స్పెక్టర్ రంగరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివశక్తి సేవసమితి సభ్యులు లెక్కించారు. నగదు రూ.1,08,62,138, విదేశీ కరెన్సీ నోట్లు 30, మిశ్రమ బంగారం 88 గ్రాములు. మిశ్రమ వెండి 13కిలోల 500 గ్రాములు, పసుపు బియ్యం 27 క్వింటాళ్లు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక బ్యాంక్‌లో జమ చేసినట్లు తెలిపారు. ఆలయ చైర్మెన్ గీస భిక్షపతి, ఆలయ ధర్మకర్తలు, ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, పోలీస్,ఆలయ సిబ్బంది, శివశక్తి సేవ సమితిసభ్యులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

నవతెలంగాణ-చిన్నశంకరంపేట : అనుమానాస్పద స్థితిలో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేటలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. పట్టణానికి చెందిన ప్రసాద్ (17) స్థానికంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి రాజు కొన్ని సంవత్సరాలు క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. తల్లి కవిత కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. రోజు మాదిరిగానే ఉదయం కూలీ పనులకు వెళ్లిన తల్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి కుమారుడు దూలానికి వేలాడుతూ కనిపించాడు. వెంటనే నార్సింగిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు.

అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల పరిధిలో ఎస్.డి.,ఎఫ్, గడా తదితర నిధులతో చేపట్టిన పనులపై అధికారులతో సమీక్షించారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, వైకుంఠ ధామాలు, గ్రంధాలయం, టి.ఎస్. బి పాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతుల మంజూరు, ఆస్తి పన్నుల వసూలు తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 32 శాతం మాత్రమే వివిధ అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న వారు ఈ -శ్రమ్‌లో రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ లో ఈ-శ్రమ్ నందు రిజిస్టర్ చేసుకునేలా మున్సిపల్ కమీషనర్లు, ఈ.డి.ఎం.తో సమన్వయం చేసుకుంటూ వంద శాతం పూర్తయ్యేలా చూడాలని కార్మిక శాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో సీఈఓ శైలేష్, మునిసిపల్ కమీషనర్లు జానకిరామ్ సాగర్, వెంకట గోపాల్, మోహన్, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ శిఖర స్థాపన

- రెండవ రోజు భగలాముఖి దేవత ప్రతిష్ట మహోత్సవం
- మాధవానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- మహోత్సవాలకు హాజరైన ప్రముఖులు





నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భగలాముఖి దేవత ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రెండవ రోజు గురువారం బగలాముఖి దేవత ఆలయం ముందు ధ్వజ శిఖర స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి గురు ప్రార్ధన గోపూజ, శాంతి పాఠం, పూజ, స్థాపితా దేవత ప్రాతక్కాల పూజ, జప పారాయణం, నవగ్రహ మండల దేవత హెూమాలు, మూలమంత్ర ఆవనములు, జలాధివాసం దాన్యాదివాసం, శిఖర ధ్వజ సంస్కారములు వంటి కార్యక్రమాలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్యన ఘనంగా సాగింది. ఈ కార్యక్రమాలు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో ఆయన సమక్షంలో జరిగాయి. ఈ మహోత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీత రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం

శివంపేటలో భగలాముఖి దేవతా ప్రతిష్ట మహోత్సవములో భాగంగా గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతిష్ట మహోత్సవాలకు వచ్చిన భక్తులు ప్రజలు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ ప్రతిష్ట మహోత్సవాలకు వచ్చిన భక్తులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భగలాముఖి ట్రస్టు నిర్వాహకులు వెంకటేశ్వర శర్మ, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డిలు, అన్ని వసతులు కల్పించారు.



పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్న ఐటీసీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయల కల్పన కోసం ఐసీఎంఎల్ ఐటీసీ పరిశ్రమ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్, మనోహరాబాద్ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఐటీసీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ పరిశ్రమ దాని సీఎస్ఆర్ నిధులను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వినియోగించడం చాలా మంచి పరిణామనన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ బడులను కార్పోరేట్ స్థాయిలో తయారు చేస్తున్నారని తెలిపారు. పరిశ్రమ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకుని అభివృద్ధి పనులను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ జావీద్‌పాషా, వార్డు సభ్యులు లాయిక్, శోభన్‌రాజ్‌గౌడ్, యాద సంతోష్‌కుమార్, మధుశ్రీ, పరిశ్రమ మేనేజర్ విజయ కృష్ణలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సోమ్య నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది పీఆర్‌టీయూ సంఘం మాత్రమేనని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సౌమ్య నాయక్ అన్నారు. గురువారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 52 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్థానిక చిల్డ్రన్ పార్కులో పీఆర్‌టీయూ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సామ్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో పీఆర్‌టీయూ సంఘం కీలక భూమిక పోషించిందన్నారు. రానున్న రోజుల్లో పీఆర్‌టీయూ సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, స్వరూపారాణి, చందర్, బ్రహ్మాచారి, రాఘవేందర్, రవీందర్, వీరేశం, దన్ సింగ్ , సత్యనారాయణ, వెంకటస్వామి, లాలు , ఇంతియాజ్, రమేష్, భీమ్లా, నాగభూషణం, రాజు, శ్రీనివాస్ గౌడ్ , రాములు, ఆంజనేయులు, పూర్వచందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట : ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పీఆర్‌టీయూఎంతో కృషి చేసిందని మండల శాఖ అధ్యక్షులు మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వనరుల కేంద్రం వద్ద శాఖ అధ్యక్షులు మాధవరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం సంఘం పోరాటాలు చేసిందన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి పీఆర్‌టీయూ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, కృష్ణమూర్తి, కిషన్, అంజనా చారి, శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మండలి డిప్యూటీ చైర్మెన్ బరిలో బండ ప్రకాష్



నవతెలంగాణ-మర్కుక్ : శాసన మండల డిప్యూటీ చైర్మెన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ పేరును బీఆర్ఎస్ పార్టీ నుంచి సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఖారారు చేయడంపై ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ బండ ప్రకాశ్‌కు మండలి డిప్యూటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు మరమ్మత్తు కోసం ఎంపీపీకి వినతి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం వడియారం గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే దారి మరమ్మత్తు కోసం నిధులు కేటాయించాలని గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు వడియారం గ్రామ సర్పంచ్ తిరుమల నర్సింలు, ఎంపీటీసీ భిక్కీ లక్ష్మి రమేష్, గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి గతంలో రోడ్డు మార్గం ఉండేదని, కొంతమేరకే రోడ్డు మార్గం ఉండడంతో పాటు మిగతా రోడ్డు మరమ్మత్తు కోసం, కల్వర్టు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వారు ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో నాసిరకం పనులు

బీజేపీ జిల్లా అధ్యక్షులు
నవతెలంగాణ -పాపన్నపేట




ఏడుపాయల్లో నాణ్యత లోపం జరుగుతుందని జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గురువారం తెలిపారు. పాపన్నపేట మండల స్థానిక నాయకులు గురువారం ఏడుపాయలలో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఇద్దరు కూడా మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా చలామణి అవుతున్నారని ఎదేవా చేశారు. ఏడుపాయలలో జరుగుతున్న నిర్మాణాలన్నీ కూడా నాసిరకంగా ఉన్నాయన్నారు. ఇక్కడ పనిచేసే కాంట్రాక్టర్ల దగ్గర కూడా దేవేందర్ రెడ్డి ముడుపులు పుచ్చుకున్నారని, కమిషన్లకు కక్కుర్తి పడడం వలన ఏడుపాయలలో అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఏడుపాయలకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారని, వారికి సౌకర్యాలు కల్పించడంలో ఎండోమెంట్ విఫలమైందని ఆరోపించారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మద్యం సేవించి వచ్చిన భక్తులు నీటిలో మునిగి చనిపోవడం జరుగుతుందన్నారు అందుకు కారణం ఏడుపాయల పాలకవర్గం, ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమేనని ఆరోపించారు మండల అధ్యక్షులు సంతోష్ చారి మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా నాయకులు మల్లం నారాయణ ఆకుల సుధాకర్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సతీష్ మండల ప్రధాన కార్యదర్శిలు వడ్ల బిక్షపతి బత్తిని రాజు మండల కార్యదర్శులు మల్లంపేట చంద్రయ్య నర్సింలు ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ వడ్లభాగేష్ మైనార్టీ ముఖ్య అధ్యక్షుడు సయ్యద్ గౌస్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పంతుల కిషన్ గారు వడ్ల శేఖర్ లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ నర్సింలు లింగాయపల్లి సాయిలు గంగాధం పాల్గొన్నారు.

శివ స్వాములకు రూ. 21 వేల విరాళం



నవతెలంగాణ-నర్సాపూర్ : హత్నూర మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన శివ మాల ధరించిన శివ స్వాములకు గురువారం టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు సేవా రత్న అవార్డు గ్రహీత లకావత్ రమేష్ నాయక్ తన వంతు సాయంగా రూ.21 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు ఉన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి 63వ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-చేగుంట : మండలంలోని బి కొండాపూర్ గ్రామంలో సింగరాయ గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 63 వ బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. గత మూడు రోజులుగా స్వామివారికి వివిధ కార్యక్రమాలు స్వామివారి ఊరేగింపు, కళ్యాణ మహోత్సవం, అభిషేకం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు, ఆలయ కమిటీ చైర్మన్ రంగయ్యగారి రాజిరెడ్డి దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులచే స్వామివారి కల్యాణోత్సవము వేదమంత్రాల సాక్షిగా కన్నుల పండుగగా జర్పించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రంగయ్య గారి రాజిరెడ్డి, మాట్లాడుతూ గత 63 సంవత్సరాలుగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆలయ కమిటీ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి మొక్కులు తీర్చే స్వామిగా భక్తుల పాలిట నమ్మకంగా విరాజిల్లుతూ ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య పున్నమి తర్వాత వచ్చే చవితి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.స్థానిక సర్పంచ్ దోశల బాల నర్స్, ఉప సర్పంచ్, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు బూరుగుపల్లి శ్రీనివాస్, కొండాపూర్, ఖాజీపూర్, ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కళ్లతో బయటి ప్రపంచాన్ని చూస్తాం





నవతెలంగాణ-చేగుంట

అన్ని అవయవాల్లోకెల్లా కళ్ళు ప్రధానమైనవని, కళ్ళు ఉంటేనే ప్రపంచాన్ని చూస్తామని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం వడియారం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ ఆరోగ్యపరమైన సేవలు అందించడానికి, కంటి వెలుగు ద్వారా పరీక్షలతో పాటు, కళ్ళ అద్దాలను ఉచితంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డపల్లి తిరుమల నర్సింలు, ఎంపీటీసీ బిక్కి లక్ష్మీ రమేష్, ఉపసర్పంచ్ గిరి గౌడ్, వైద్యాధికారి అనిల్ కుమార్, మనోహర్, ఫార్మసిస్ట్ పగడయ్య, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం శివంపేట జెడ్పీటీసీ కల్లూరి హరికృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఎంపీడీవో నవీన్‌లతో కలిసి సందర్శించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి నాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్వయం స్వపరిపాలన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌గా మణికంఠరెడ్డి, డీఈవోగా తబ్రిజ్, డిప్యూటీ డీఈవోగా భవాని, ఎంఈవోగా గౌతమ్, హెచ్ఎంగా అర్చనలు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా జశ్వంత్‌గౌడ్, నితీస్, భరత్, అరవింద్, సాయిచంద్రం, నిఖిత, శ్రీహర్ష, కీర్తన, శ్రీలక్ష్మి, భానుశ్రీ తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం వెంకటస్వామి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **THOTA KARTHIK S/o.Late T. Suresh,** R/o. Hyderabad, has Lost original Registered Sale Deeds Document No.1506/1976 dated 20-05-1976; 1736/1976 dated01/07/1976; 1737/1976 dated 01/07/1976; 5737 /1996 dated 03/10/1996; 5738/1996 dated 03/10/1996; 5739/1996 dated 03/ 10/1996; 5740/1996 dated 03/ 10/ 1996;5741/1996 dated 03/10/1996 in respect of all that land bearing Survey Nos.281,288, 289, 304, 305, 306, 307, 308, 309 and 310, situated at Kistareddypet Village, Ameenpur Mandal, Sangareddy District at Patancheru to Sanga reddy Bus Stop.My client also lodged police complaint dated 27-10-2022 in this regard before P.S.Patancheru. So if, any person(s) found the said original documents may contact the undersigned and he will be rewarded suitably.

I. NAGENDER RAO,
Advocate
Flat No.104, 1" Floor, Om Chaitanya Samrudhi Apts., Sangam Road, Langer House, Hyderabad-8, T.S. Cell: 9949001407 & 9949099055

IN THE COURT OF THE HON'BLE ADDL. JUDICIAL FIRST CLASS MAGISTRATE-CUM-1 ADDL JUNIOR CIVIL JUDGE SANGA REDDY DIST: AT: SANGA REDDY
O.S.No. 224 OF 2021

Between :-
SMT. RADHIKA, D/o. Late. Shiva Kumar Shastri,Aged about 39 years, Occ: House Wife,R/o. H.No.3-2-353, Swami Vivekanada Street, Avulamanda, Secundrabad. ......Plaintiff

AND

1.**S.Jalandar** S/o. S. Kistaiah, Aged about 55 years, Occ: RTC Employee, R/o. Quator No.844/B, BHEL Township, Ramachandrapuram, Medak District.
2. **R. Satya Prakash Bajpai** S/o.Late Ramkrishan Bajpai Aged about 51 years, Occ: Business,R/o. Hussaini Alam, Hyderabad
3. **P. Ramana** S/o. P. Venkata Ramappa, Aged about 51 years, Occ: Business, R/o. H.No. 8-3-678/42/1, Flat No.503, BVR Residency, Navodaya Colony, opp: GanapathiComplex, Khairatabad, Srinagar Colony, Hyderabad
4. **Union Bank Previously Andhra Bank,** Ameerpet Branch, Rep. by Branch ManagerDivya Shakti Complex, Ameerpet, Hyderabad .....Defendants

Please take Notice that the Plaintiff herein filed the above suit for Declaration of Title and Declaration of Regd. Agreement of Sale Cum General Power of Attorney document bearing No. 10240 of 2004 dated 19.08.2004 registered at D.R.O of Medak at Sanga Reddy, Regard. Sale Deed document bearing No. 16362/2016 dated Sub Registrar at Sanga Reddy and 18.07.2016 Registered. At joint Regd Memorandum of deposit of title Deeds document bearing No. 28804/2016 dated 07.12.2016 registered at joint sub registrar at Sanga Reddy as null and avoid and not binding on the Plaintiff. And same is coming up for your appearance the Defendant No.2 and stand Posted to 27-02-2023 before the above said Hon'ble Court.

You are hereby therefore requested to appear the Defendant No.2 before the above said Hon'ble Court on 27-02-2023 at 10.30. A.M. either in Person or through your Advocate, failing which, the matter will be heard and determined in accordance with the law.

A-SCHEDULE OF THE PROPERTY

ALL THAT THE piece and parcel of open Plot bearing No. 299 admeasuring 400 Sq.yards equivalent to 334.4 Sq. meters in Sy.No.966, 967, 969/4, situated at Ameenpur, Mazre Beramguda with Ameenpur Gramapanchyath, Sanga Reddy Taluq, Medak District, Presently known as Beeramguda Village, Ameenpur, G.P. Patancheruvu Mandal, Medak District (Beeramguda village,Ameenpur G.P. & Mandal, Samga Reddy District) and bounded by:-NORTH:Plot No. 298.,SOUTH :Plot No.300,EAST : Plot No. 308,WEST: 30' Wide Road

// BY ORDER OF THE COURT//
M/s. K.SRINIVAS REDDY
Advocate
Plot No.25, D.No. 11-14-304
Sirinagar Colony, L.B.Nagar, Hyd

నర్మెట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు భోదించారు. డీఈవోగా ఎం. వైష్ణవి, డిప్యూటీ డీఈవోగా అర్. సంజయ్, ప్రధానోపాధ్యాయులుగా ఎస్. రాజేష్‌లు వ్యవహరించారు. పాఠశాల విషయ బోధకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులైన విద్యార్థులను గ్రామ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందిరి యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, గణేష్, కనకయ్య, ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, శివయ్య లలిత, నరేందర్, రాజయ్య, రాజకుమార్, వంశీ, శిల్ప, సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



4

సిద్దిపేట

శుక్రవారం 10 ఫిబ్రవరి 2023

ఫామాయిల్ సాగుతోనే రైతులకు బంగారు భవిష్యత్



- ఫామాయిల్ సాగు చేసిన రైతుకు సన్మానం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఫామాయిల్ సాగు చేస్తే రైతులకు బంగారు భవిష్యత్ ఉంటుందని, ఈసాగు ద్వారా రైతులు అధిక లాభాలు గడించవచ్చని దుబ్బాక ఎంపీపీ కొత్తపుష్పాలత, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామానికి చెందిన భూపతి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న ఫామాయిల్ తోటను ఎంపీపీ, ఏవో, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చింతల జ్యోతి, ఎంపీటీసీ అస్క రవి, గ్రామ సర్పంచ్ అస్క శ్రీనివాస్‌లతో కలిసి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆయిల్ ఫామ్ సాగుపై చిన్న సన్నకారు రైతులు దృష్టి పెట్టాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసుకునే పంట ఆయిల్ ఫామ్ పంట అని పేర్కొన్నారు. అనంతరం ఫామాయిల్ సాగు చేస్తున్న రైతు భూపతిని సన్మానించారు. కార్యక్రమంలో ఏఈవో, గ్రామ రైతులు, తొర్నాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నారోజు విజయలక్ష్మి బ్రహ్మచారి అధ్యక్షతన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గర్భకోశ వ్యాధికి సంబంధించిన 25 పశువులను గుర్తించి వాటికి చికిత్సలు చేశారు. 127 దూడలు, 14 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. రైతులకు పశువులకు సంబంధించిన శాస్త్రీయపరమైన యాజమాన్య పద్ధతులపై, పశుగ్రాస పెంపకంపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి, కరీంనగర్ డైరి చైర్మన్ పర్మరాములు, పశు వైద్య సహాయ సంచాలకులు సత్యప్రసాద్ రెడ్డి, పశు వైద్యాధికారులు వేణు గోపాల్, చతుర్వేది, శ్రీనివాస్, సిబ్బంది నరేష్, బాలరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవ, ఎమ్మెల్సీ రఘోత్తం జన్మదిన వేడుకలను గురువారం మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీఆర్టీయు పత్రిక సంపాదక సభ్యులు జయపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సంఘం సాధించిన జి.వోలను గుర్తుచేస్తు సంఘం బలోపేతం చేసిన నాయకులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు వేమారెడ్డి, రాష్ట్ర నేతలు యు.శ్రీనివాస్, కనకరాములు, బాల్ చరణ్, శ్రీనివాస్ రావు, యాదగిరి, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ జిల్లా నాయకులు సి.హెచ్. నాగరాజు, వేంకటేశ్ గౌడు సీనియర్ నేతలు జానకి రాంరెడ్డి, బషీర్, శ్రీనివాస్, మండల నాయకులు భూపతి రెడ్డి, గురూజీ, వేణు, శోభరాణీ, నాయకులు విశ్వేశ్వర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, బాల్ నారాయణ, కాశీ నాథ్, లక్ష్మీ ప్రసన్న, ప్రతిభారాణీ, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

- సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య



నవతెలంగాణ-కొండపాక

గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ హమాలీ కార్మికులకు ఒకే కూలీ రేటు నియమించి, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కొండపాక ఉమ్మడి మండల సీఐటీయూ కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం జరిగిన కుకునూరు పల్లి మండల హమాలి కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు ఎలాంటి సంక్షేమ బోర్డు లేకపోవడంతో వారికి రావలసిన సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలు చేయాలని, అదే మాదిరిగా సాధార మరణం పొందితే రెండు లక్షలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. బరువులు మోసి మోసి 40 సంవత్సరాలకే వృద్ధాప్యంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత హమాలీలను గుర్తించి వారికి ఈ ఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలపైబడిన ప్రతి కార్మికునికి రూ. 5000లు పెన్షన్ ఇచ్చి వారు పనిచేస్తున్న ప్రాంతాలలో సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల నాయకులు, హమాలీ కార్మికులు మీసా ఐలయ్య ముచ్చర్ల బిక్షపతి, ముచ్చర్ల రమేష్, కర్ణాకర్, అశోక్, మల్లయ్యనర్సింలు, కనకయ్య ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు


ఆరోపణల్లో నిజం లేదు



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో పంట ధ్వంసం చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని వడియారం విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొడుగుపల్లి గ్రామంలో రైతు గొల్ల శ్రీనివాసు పంటను తాము ధ్వంసం చేసినట్లు కొంతమంది రాజకీయ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకున్నాక మాట్లాడితే వారికి గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. గొడుగుపల్లి గ్రామానికి చెందిన గురువారెడ్డి రాంరెడ్డి జగన్ రెడ్డి ఎన్నారైలుగా అమెరికాలో స్థిరపడ్డారని తెలిపారు. వారికి 64 ఎకరాల భూమి ఉండగా దానిలో 60 ఎకరాలను గ్రామంలోని ఎస్సీలకు పంచిపెట్టారని పేర్కొన్నారు. మిగిలిన నాలుగు ఎకరాలలో జగన్ రెడ్డి రాంరెడ్డి భార్యల పేరుపైన భూమి రిజిస్ట్రేషన్ అయి ఉందని తెలిపారు. కొత్తగా వచ్చిన ధరణి పోర్టల్‌లో ఎకరం భూమి గోవిందపూర్ గ్రామానికి చెందిన కిషన్ పేరుపైన రిజిస్ట్రేషన్ కాగా దానిని గొడుగుపల్లికి చెందిన రామకృష్ణారెడ్డి తప్పుడు పత్రాలను సృష్టించి అతని పేరు పైన చేయించుకున్నారని తెలిపారు. సంబంధం లేని వారు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. భూమికి సంబంధించిన పత్రాలు అన్ని తమ వద్ద ఉన్నాయని అన్ని ఆధారాలతో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మంత్రులను కలిసిన ఆర్ఎంపీలు



నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ భవనంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పంగ మల్లేశం కలిశారు. గురువారం ఆ సంఘం నాయకులు హరిబాబు, రాజమౌళి, హుస్సేన్, కలిసి 428 జీఓను సవరించి గ్రామీణ వైద్యులకు గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా గ్రామీణ వైద్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలి







నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

కంటి వెలుగు పథకం దేశానికి మోడల్‌గా నిలిచిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ అన్నారు. గురువారం నారాయణరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మనిషి అవయవాల్లో అతి సున్నితమైనది నేత్రాలు మాత్రమేనన్నారు. కళ్ళు లేనిది మనిషి ఏమి చేయలేడన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయించి ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఓఎస్‌డి బాలరాజు, వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, సర్పంచ్ మాస శశి యాదగిరి, ఉపసర్పంచు కొంగరి స్వామి, ఎంపీటీసీ స్వప్న ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి, ఏపీఎం ధర్మసాగర్ నాయకులు కొమిరె ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డులో నీలకంఠ భజన మండలిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం తన కళ్లను పరీక్షించుకున్నారు. ఆమె మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో కంటి వెలుగుకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నదన్నారు. 18వ వార్డు ప్రజలందరూ తమ కళ్లను పరీక్షించుకోవాలని కోరారు. కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,బీఆర్ఎస్ నాయకులు గోనె మధుసూదన్,భాను, పలువురున్నారు.

నవతెలంగాణ -సిద్ది పేట

కంటి వెలుగుతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు వస్తున్నాయని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పేదలకు అండగా ఉన్నారని 25వ వార్డు కౌన్సిలర్ యోగి అన్నారు. గురువారం మహిళా సమైక్య భవనంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను కూడా ఇస్తుందని, దీంతో నిరుపేదలకు ఆర్థిక భారం తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్నిగ్ధ, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్ నాగారాణి, సీఈవో జ్యోతి, ఏఎన్ఎం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

అంధత్వ నియంత్రణకు సీఎం కెసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ల ఆదేశాల మేరకు నిర్వహించబడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందని ఎంపీపీ కీర్తి సురేష్ అన్నారు. గురువారం మండలంలోని బత్తులవానిపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కన్నం లక్ష్మి రాజు, ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ రాజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు కంటి వ్యాధులను బట్టి మందులు, కండ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, కొడముంజ రాజు, ఎంపీవో సురేష్, వార్డు సభ్యులు రాజవ్వ, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్ శారద, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్‌లు, ఐకేపీ సీసీ శ్రీనివాస్, కార్యదర్శి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ రాధకిషన్ తెలిపారు. గురువారం మండల కేంద్రం లో కంటి పరీక్షలు చేసుకున్న వారికి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి పరీక్షలలో దూరం చూపు ఉన్నవారిని గుర్తించి వారికి ప్రభుత్వం కళ్ళజోడులు పంపించిందన్నారు. ఇప్పటివరకు జరిగిన కంటి పరీక్షలలో భాగంగా 449 కళ్లద్దాలను ఆర్డర్ కోసం పంపించామన్నారు. 66 మందికి కళ్లద్దాలు అందించామన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ సొడు బాల్ లక్ష్మి కిష్టయ్య, ఎంపీటీసీ కోమటిరెడ్డి మమత రాధా మనోహర్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణలతో కలిసి ఎంపీపీ పుష్పలత గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. కంటి వెలుగు క్యాంపు సిబ్బందికి సర్పంచ్ సొడు బాల లక్ష్మి కిష్టయ్య సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన స్టీలు గ్లాసులు, స్టీలు వాటర్ బాటిల్‌లను అందజేశారు. ఎంపీడీవో భాస్కర శర్మ ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఏపీఎం దాకయ్య, పలువురున్నారు.







ఆయిల్ ఫామ్ పంటలతో అధిక లాభాలు



నవతెలంగాణ-మర్కుక్

అయిల్ పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో రైతులు నూతనంగా సాగు చేసిన అయిల్ పామ్ పంటను అయిల్ ఫెడ్ అధికారి విజయ్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయం నూనె గింజల కన్నా ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రేట్లు అధికంగా ఉంటుం దన్నారు. మొక్కలు నాటిన తరువాత 4 వ సంవత్సరం నుండి కాపు మొదలై 30 సంవత్సరల వరకు నిరంతర దిగుబడీ తో ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్ పామ్ సాగులో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు కి డ్రిప్ 90 శాతం రాయితీ మరియు మొక్కలను రాయితీ లను ప్రభుత్వం అందజేస్తుందని, రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కూరగాయలు, ఆకుకూరల తోటలు వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు , రైతులున్నారు.



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని కోరుతూ గురువారం దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలోని గౌస్,బైండ్ల భూపతిలకు చెందిన ఆయిల్ పామ్ తోటలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, ఎంపీపీ పుష్పలత, వైస్ ఎంపీపీ అస్క రవి, సర్పంచ్ అస్క శ్రీనివాస్, మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు హాజరైనారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు చేస్తున్న తోటలను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి యం.ప్రవీణ్ కుమార్, ఆయిల్ ఫెడ్ దుబ్బాక మండల అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ దుబ్బాక మండల వ్యాప్తంగా 49 మంది రైతులు 120 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని వివరించారు. రైతులు ఆయిల్ ఫావమ్ సాగుకు ఆసక్తి చూపాలని, వీటి సాగుకు డ్రిప్ పరికరాలను సైతం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఏఈఓలు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాల పర్యటన



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య బ్రాంచ్-1 విద్యార్థులు గురువారం వ్యవసాయ క్షేతంలో పర్యటించి, వరి నాట్లు వేసే విధానం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎజాజ్ అలీ మాట్లాడుతూ స్మార్ట్ లీవింగ్ ప్రోగ్రాం సందర్భంగా, సస్యభారత్‌లో భాగంగా విద్యార్థులు వ్యవసాయ క్షేతాలలో పర్యటించి, పంటలు పండించే విధానం గురించి స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. సేంద్రియవ్యవసా య పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది నాయుడు, రాజు, కర్ణాకర్ రెడ్డి, రాజన్న, అర్షియా, బాబు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

పీఆర్‌టీయూ 52వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ కేబీఆర్ఆర్ పీఆర్‌టీయూ భవన్‌లో గురువారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజంలు మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం పీఆర్‌టీయూ అని, గత అర్ధ శతాబ్దంగా ఉపాధ్యాయులకు కావలసిన ఎన్నో సౌకర్యాలు సమకూర్చిందని తెలిపారు. సంఘ నాయకులుగా ఎన్నో బాధ్యత నిర్వహించి రిటైర్ అయిన బెజుగామ నాగేంద్రరావు, పాతూరి అంజిరెడ్డి, వాసుదేవ రెడ్డి మోహన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్కిరెడ్డి విజయ, ఆస లక్ష్మణ్, నర్రా భాస్కర్ రెడ్డి, ఎం సురేందర్ రెడ్డి, జి. మాలతి, చామకూర అనిల్ కుమార్, హనుమారెడ్డి, నీరుడి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, కే శ్రీనివాసారెడ్డి, ఎస్ రామకృష్ణారెడ్డి , కత్తుల రాజశేఖర్, జే శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి, రాజిరెడ్డి, త్యాగరాజు, సిద్ధి వెంకటేష్, ప్రసాద్, అధికం పవన్ కుమార్, కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్నరాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

ఇంటి పన్నులు చెల్లించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, ట్రేడ్స్ లైసెన్సులు సంబంధించి 2022-23కు సంబంధించిన పన్నులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఇందులో మూడు కోట్ల 85 లక్షల 26 వేల డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రెండు కోట్ల 37 లక్షల 4000 రూపాయలు వసూలు చేశారని ఆయన తెలిపారు. మరో కోటి 48 లక్షల 22 రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటిని వెంటనే వ్యాపారులు చెల్లించి సహకరించాలన్నారు. అదేవిధంగా నల్ల బిల్లులు ఒక కోటి ఇరవై ఒక్క లక్ష 26,000 ఉండగా ఇప్పటివరకు 65 లక్షల 85000 వసూలు చేసినట్లు ఆయన చెప్పారు. మిగతా 55 లక్షల 41 పెండింగ్లో ఉందని ఇది వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ట్రేడింగ్ లైసెన్సులు కోటి నాలుగు లక్షల 56 వేల రూపాయలు డిమాండ్ ఉండగా ఇప్పటివరకు ఎనిమిది లక్షల 20 వేలు మాత్రమే వసూలు అయినట్లు అని చెప్పారు. మిగతా 6 లక్షల 36 వేల రూపాయలను ట్రేడర్స్ చెల్లించి సహకరించాలన్నారు. ప్రజల సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు.

అవధానానికి.. ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు

- అష్టకాల నరసింహ రామ శర్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి
- సంతాపం తెలిపిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రముఖ పండితులు , అష్టావధానిగా సరస్వతి పుత్రునిగా పేరుగాంచిన అష్టకాల నరసింహ రామశర్మ మృతి పట్ల మంత్రి హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వారి మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ అష్టావధాని, వాస్తు జ్యోతిష్య పండితులు, ఆధ్యాత్మికవేత్త నిరాడంబరుడు శ్రీ అష్టకాల నరసింహ శర్మ మరణం ఎంతో బాధాకరమని, సీఎం కేసీఆర్ కి, నాకు అత్యంత ఆత్మీయుడు అని వారి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వైదికాన్ని అవపోసన పట్టి వేలాది మంది శిష్యులను తయారు చేసి, అష్టావధానాలు చేసి అవధాని గా మన ప్రాంతానికి వన్నె తెచ్చిన గురువు అష్టకాల అని , అవధానాలు చేస్తూ వచ్చిన డబ్బుల తో అనంత సాగర్ ప్రాంతంలో గొప్ప సరస్వతి అమ్మవారి ఆలయాన్ని నిర్మించి సామాజిక సేవ గా సమాజానికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. తెలుగు మహాసభల్లో సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఆయన అవధానాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో దాదాపు 500 పైగా సరస్వతి యజ్ఞ యగాలు నిర్వహించి అమ్మవారి మహత్యాన్ని సమాజానికి చాటి చెప్పారని తెలిపారు. ఎన్నో ఆలయాలు వారి చేతుల మీదుగా ప్రతిష్ఠలు జరిగాయని , ధర్మ సందేహాలకు ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చి నివృత్తి చేసే వారని కొనియాడారు. వారి జీవితం భావి తరానికి మార్గదర్శనం కావాలని, వారి మరణం ఆధ్యాత్మిక, ధార్మిక రంగాలకు , అవదానానికి తీరని లోటు అని, వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.

పేదింటి పెళ్లికూతుళ్లకు పుస్తె మట్టెలు పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన కుకునూరుపల్లి అంజయ్య కూతురు వివాహానికి, అలాగే లింగాపూర్ గ్రామానికి చెందిన రాకం పార్వతమ్మ,రాజయ్యల కూతురు వివాహాలకు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ నూతన వధువులకు పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, మాజీ సర్పంచులు బూర గంగాధర్, గద్దల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడు, పోశయ్య, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

GENARAL PUBLIC NOTICE

This is hereby informed to all the General public that our client Mohd Abdul Waheed S/o Mohd Abdul Sattar, age 48 Years, R/o H. No. 7-81/3, Kohir Village & Mandal, Sangareddy District entered into an agreement to purchase the Agricultural land bearing Sy No. 227/A/1 admeasuring Ac.00-20 Guntas, situated at Koheer Village & Mandal, Sangareddy District, bounded by North: Agriculture Land in Sy No 225, South: Agriculture Land in Sy No 227, East: Agriculture Land in Sy No 227, West: Railway Track, and Agricultural land bearing Sy No. 227/A/1 admeasuring Ac.00-20 Guntas, situated at Koheer Village & Mandal, Sangareddy District, bounded by North: Agriculture Land in Sy No 227 Part, South: Agriculture Land in Sy No 228, East: Agriculture Land in Sy No 227 Part, West: Railway Track from its owners 1. Mohammed Abdul Qayyum S/o Mahammeed Abdul Gaffar, 2. Syed Ahmeduddin S/o Syed Saleemuddin, Both R/o Kohir Village & Mandal, Sangareddy District. In pursuance of the said agreement for sale, of the Agriculture land above said, our client paid considerable amounts as advance earnest amount, and our client is going to get the registered sale deed in near future.

Therefore in the above circumstances if any, person or persons having any interest or right whatsoever over the above said Land may approach the undersigned with all the material and relevant documents within 7 days, from the date of this publication failing which our client shall proceed to get the registered sale deed executed and registered as per law and no claims will be entertained thereafter.

Hence this public notice.

A.KARTHIK GOUD
M.B.A., LLM.,
ADVOCATE, Zaheerabad
Cell: 9963538007.

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST JUDGE (M.A.CT.) AT KARIMNAGAR
M.V.O.P.No. 65 OF 2018

Between:-
Chenna Nirmala & Others ...Petitioners
AND
Mohammad Abdul Khadeer & Others ... Respondents

To,
Respondent No. 1
1]. Sri,Mohammad Abdul Khadeer, S/o. Hameed, Age 50years, Occ: Driver of the DCM Van bearing No. AP-28-TA-9397, R/o. Pitlam Base, Medak Dist

Whereas the above named petitioners, filed a petition for grant of compensation on account of the death of Chenna Ramchandar in a motor vehicle accident occurred on 09-12-2016 at about 7.00 PM, against the respondents No. 1 to 3 and same is posted on 27-02-2023 for your appearance and counter if any.

Take notice, that the above **M.V.O.P is posted on 27-02-2023 at 10:30 AM** for your appearance and counter if any and in case of your failure to appear by person, or through an Advocate on the said date and time, before the court mentioned above, the matter will be heard and determined in accordance with law.

// By Order of the Court //
Sd/-
THIRUPATHI GOUD DULAM
Advocate
Flat No.408, Surya mitra Residency,
JYOTHINAGAR,
KARIMNAGAR - 505001
Cell: 9849221115

బదిలీల్లో ఎమ్మెల్సీల కృషి సంతృప్తికరం



నవతెలంగాణ-నంగునూరు

ఉపాధ్యాయ బదిలీల్లో ఎమ్మెల్సీల కృషి సంతృప్తికరంగా ఉందని పీఆర్టీయూ రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షుడు ఒగులం రాజిరెడ్డి అన్నారు. గురువారం నంగునూరు మండలం అంక్షాపూర్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు వంగ వెంకట్ రాంరెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు, 317 స్పౌజ్ బదిలీల విషయంలో ఎమ్మెల్సీల కృషి చాలా ఉందన్నారు. అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటరామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పార్థసారథి, ప్రధాన కార్యదర్శి పంతం నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి హైమద్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దాతల కృషి అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు

దాతల కృషి అభినందనీయమని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి అన్నారు. గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి గజ్వేల్‌కు చెందిన చకిలం విజయ తన 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విజయ- చిరంజీవి దంపతులు సుమారు 25 వేల రూపాయలు విలువ చేసే పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి దేశీరెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం గర్వనీయమన్నారు. మరొక దాత కొంతం రాజ్ కుమార్ పదవ తరగతి చదువుతున్న నలుగురు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి రాబోయే పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 11 వేల రూపాయలు, ద్వితీయ స్థానము నిలిచిన వారికి 6 వేల రూపాయలు అందిస్తానని ప్రకటించారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమీరిశెట్టి శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అష్టావధాని అష్టకాల నరసింహారావుశర్మ మరణం తీరని లోటు



నవతెలంగాణ-సిద్దిపేట

సరస్వతి పుత్రుడు, ప్రముఖ అష్టావధాని, అనంతసాగర్ సరస్వతి క్షేత్ర నిర్మాత అష్టకాల నరసింహారామ శర్మ మృతి సాహితీ లోకానికి తీరని లోటని జాతీయ సాహిత్య పరిషత్ కవులు తెలిపారు. గురువారం సిద్దిపేటలో వారు మాట్లాడుతూ అష్టకాల నరసింహరామశర్మ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియలో అష్టావధానిగా వేనోళ్ళ కీర్తి గడించి, ఎందరో శిష్యులను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏర్పాటు చేసుకున్న నరసింహారామశర్మ మరణం తెలుగు సాహితీలోకాన్ని ఎంతగానో కలచి వేసిందన్నారు. సిద్దిపేట సాహిత్యంలో తీరని లోటని జాతీయ సాహిత్య పరిషత్ కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెళ్ళి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, వరకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, బస్వరాజ్ కుమార్, తెల్జీరు మల్లేశం, గజ్జెల కనకరాజు, బి.సుధాకర్, చంద్రకాంత్, మిట్టపల్ల పర్శరాములు, కాంతికృష్ణ, రామాంజనేయులు, ఎడ్ల లక్ష్మి, అనిత, నిర్మల, అనురాధ, రామానుజ, అనిశెట్టి సతీష్, తిరుపతి, చిరంజీవి శ్రీచరణ్ సాయిదాస్, చీకోటి రాములు,రాజేందర్, శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

వర్థరాజుల స్వామి ఆలయానికి మోటార్ పంపు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వర్థరాజ్ పూర్ గ్రామంలో గల వర్ధరాజుల స్వామి ఆలయంలో ఉన్న బోరు బావికి దాత మూడు చింతపల్లి ఎంపీపీ హారిక మురళిగౌడ్ సబ్‌మెర్సిబుల్ మోటర్ పంపును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు. వర్థరాజుల స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్‌పై ఎస్ఎఫ్ఐ నిరసన



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర బడ్జెట్‌పై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు విద్యారంగానికి 2,90,396 కోట్ల మొత్తం బడ్జెట్లో కేవలం 19093 కోట్లు, (6.57%) మాత్రమే కేటాయించటం అన్యాయమన్నారు. విద్యారంగానికి 30% నిధులే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యను కాషాయ కరణ చేసే నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. తరగతి గదిలో విద్యార్థుల భవిష్యత్ రూపుదిద్దుకుంటుదని తెలిపిన కొఠారి కమిషన్ అభిప్రాయం ప్రకారం ఖచ్చితంగా మొత్తం బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను ఐక్యం చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు కరుణాకర్, సాయి,నరేష్,యశ్వంత్, రవి, సంజయ్ పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను అరెస్ట్ చేయడం తగదు



నవతెలంగాణ-కోహెడ

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గురువారం హైద్రాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్ళనివ్వకుండా మండలంలోని ఐదుగురు రెండవ ఏఎన్ఎంలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు ప్రభుత్వం తప్పక పరిష్కరించాలని, హైద్రాబాద్ వెళ్ళకుండా అడ్డుకోవడం తగదని మండల కాంగ్రెస్, బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఏఎన్ఎంలు గోవిందు మంజుల, గాలిపెల్లి శారద, చింతకింది స్వరూప, మాంకాళి సునితలను కలిసి వారికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, ప్రభుత్వం వాటిని దృష్టిలోకి తీసుకొనైనా ఏఎన్ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. గత 15 సంవత్సరాలుగా రెండవ ఏఎన్ఎంలుగా గ్రామంలో ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, గుగ్గిళ్ళ శ్రీనివాస్, బండ జగన్, రామంచ రాంచంద్రారెడ్డి, బొమ్మగాని శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, ముంజ తిరుపతి, గూడ స్వామి, మంద కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశామని సర్పంచ్ దామరంచ ప్రతాప్ రెడ్డి తెలిపారు. గురువారం గత వారం రోజుల క్రితం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, ఓపెన్ ప్లాట్ల స్థలాలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించిన విషయం తెలిసిందే. కాలనీని పరిశీలించిన కలెక్టర్‌ను ఏటిగడ్డ కిష్టాపూర్ సర్పంచ్ మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మౌలిక వసతుల కల్పనకుకృషి చేయాలని కోరారు. ఆలయాలకు సంబంధించి భూములు యాక్టివేషన్ చేయాలని కలెక్టర్‌ను కోరారు

పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ నర్సాపూర్ శ పేదింటి వధువుల వివాలకు శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు. గురువారం మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన బాలమణి నర్సింహులు దంపతుల కూతురు స్వప్న వివాహానికి, పిల్లుట్ల గ్రామానికి చెందిన సత్తయ్య సుగుణమ్మ దంపతుల కుమారుడు నాగేష్ వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు అందజేశారు. పిల్లుట్ల మాజీ వార్డ్ సభ్యుడు నాగేష్,పెద్దపులి శంకర్, గొల్ల శ్రీశైలం, కుమ్మరి నాగరాజు, సంతోష్, రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మంగలి మురళి లావణ్యల కూతురు కళ్యాణి పెళ్లికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ కన్వీనర్ పంజా మహేందర్ పుస్తె మట్టెలను అందజేశారు. తన సన్నిత మిత్రులు వడ్ల నాగరాజు, పంజా ప్రశాంత్, రాజిరెడ్డిల ద్వారా పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు అందజేశారు. చిన్ననాటి మిత్రుడు మంగలి మురళి కూతురి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేయడం చాలా ఆనందంగా ఉందని మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, కొమ్మట స్వామి, పరశురాములు మంగలి స్వామి, తదితరులు పాల్గొన్నారు

ఘణపూర్‌లోఎన్సీడి కిట్ల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో సర్పంచ్ బత్తుల రజిత తిరుపతి ఆధ్వర్యంలో ఎన్సీడీ కిట్లను గురువారం పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి ఎల్లం, ఏఎన్ఎంలు కవిత, అరుణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో బీజేపీ బహిరంగ సభ

ముఖ్యఅతిథిగా సినీనటి కవిత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ స్ట్రీట్ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేస్తుందన్నారు. నంద గోకుల్ , నగరం , నస్కల్, రాంపూర్ గ్రామాలను కలిపి శక్తి కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, రాంపూర్ గ్రామంలో బహిరంగ సభను పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సినీనటి కవిత హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మెదక్ నియోజకవర్గానికి ఈశాన్య ప్రాంతానికి రాంపూర్ గ్రామం ఉన్నందున అక్కడి నుంచే ప్రచారం మొదలుపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్ప గారి సుధాకర్ రెడ్డి, విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల్దేవ్ మధుసూదన్, నిజాంపేట మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మురళి, బీజేవైఎం మండలాధ్యక్షుడు బుర్ర సంతోష్ కుమార్ గౌడ్,, శక్తి కేంద్రాల ఇన్చార్జి గజం రాజు, బూత్ అధ్యక్షులు కనకరాజు , మావురం లక్ష్మణ్ , ఊడెపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ఫిబ్రవరి 15వ తేదీన సెలవు దినం ప్రకటించాలి

నవతెలంగాణ-టేక్మాల్

ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, లంబాడీల ఐక్యవేదిక అందోల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్ర సాయి కర్నాయక్ డిమాండ్ చేశారు. జాతీయ నాయకుల జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినంగా పాటిస్తుందని, భారతదేశంలో 15 కోట్ల బంజారాలు, గిరిజనులు ఉన్నారని వారి ఆత్మ గౌరవం కోసం, పోరాటం చేసిన సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల ఐక్యత కోసం, మానవతా విలువలు కాపాడుకోవడం కోసం వారందరినీ ఐక్యం చేసి, సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ అని ఆయన గుర్తు చేశారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవత ప్రతిష్ఠ మహెూత్సవాలు



నవ తెలంగాణ నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో గల లాలు తండా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీరామ నారాయణ క్షేత్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవత ప్రతిష్ట మహెూత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత రెడ్డి దంపతులు, పి రామచందర్ దంపతుల ఆధ్వర్యంలో గణపతి పూజ, గురుపూజ, గోపూజ, స్వస్తి వచనం. ప్రతిష్ట సంకల్పం పుణ్యావచనం, మహా కలశ స్థాపన, ఆవాహిత దేవత పూజ, దేవత మూలమంత్ర అనుష్టానం, నవగ్రహ హెూమం, రామ మూల మంత్ర హవనం జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంతరెడ్డి దంపతులు ఆలయ ధర్మకర్త పి రామచంద్ర దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు హరికృష్ణ శర్మ హరిప్రసాద్ శర్మ, పండితుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్యన ఈ ప్రతిష్ట మహెూత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం దేవతా ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత రెడ్డి దంపతులు ఆలయ ధర్మకర్త పి రామచందర్ దంపతులతో పాటు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని పెద్ద మాసాన్పల్లి వడ్డెర కాలనీలో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిపారు. ఎంఈఓగా బోదాసు బ్లెస్సి,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బోదాసు దీక్ష,ఉపాధ్యాయులుగా బోదాసు చిట్టి, బోధాస్ కీర్తన,బోదాసు భాను, బోదాసు కృష్ణ ప్రసాద్,బోదాస్ నవనీత వ్యవహరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లగుర్ల రామ చంద్రరెడ్డి తెలిపారు. విద్యార్థుల ఉపాధ్యాయులుగా బోధించిన వారికి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బోదాసు కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి బహుమతులు ప్రదానం చేశారు. వార్డు సభ్యులు సంపత్,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లిలో గ్రామానికి చెందిన కన్నమైన వెంకటేష్‌కు రూ. 40వేలు, దండగుల రేణమ్మ రూ.25 వేలు, చింతల బిక్షపతి రూ.60వేల చెక్కులను గురువారం అందజేశారు. ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీశ్‌రావు ,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల. శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ రమ్య గారు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డమైన రమేష్, కోల రవీందర్, బైకని శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థుల కష్టపడి ఉద్యోగం సాధించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకి ఇది ఒక గొప్ప అవకాశం అని, విద్యార్థులు కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని పోటీ పరీక్షల నిపుణులు డాక్టర్ ఆలీ అన్నారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం అవగాహనా సదస్సు, మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం సాధించి కన్నవారికి పేరు తీసుకురావాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల మీద పోరాడుతూ, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలుగు తీయడం కోసం ఇలాంటి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాటల ఫలితంగా పోలీస్ నియామక పరీక్షల్లో ఏడు మార్కులు కలిపి, క్వాలిఫై కానీ విద్యార్థులు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, నవీన్ ,వంశీ ,వేణు , ఆనందు ,అంజలి, వర్ష అంజన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 38మంది కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యాక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం గురు వులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, లింగారెడ్డి, ఆదిరెడ్డి, ప్రతాపరెడ్డి, అంజయ్య, శాస్త్రి, దశరథం, సదాశివరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆడెపు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు కే బాలరాజు, ఎస్ మధుసూదన్, జె. శ్రీనివాస్, సమ్మయ్య, ఎన్ వినోదరెడ్డి, రూప, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సక్రమంగా రావట్లేదని అన్నదాతల ఆందోళన





నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెప్పే మాటలకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానాలకు పొంతన లేకుండా పోతుందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని ఆందోళనకు దిగారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలంటూ గురువారం మిరుదొడ్డి మండలం చెప్యాల చౌరస్తా వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటన్నర పాటు అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో కేవలం 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల విద్యుత్ సరఫరాను వ్యవసాయ పొలాలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కేవలం 8, 9 గంటల విద్యుత్ సరఫరాతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని అన్నదాతలు భీష్మించుకుని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అన్నదాతలకు నచ్చజెప్పి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు కాంగ్రెస్ బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ప్రజలేవరూ దృష్టి లోపంతో బాధ పడొద్దని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చారని, అంధత్వ నివరణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, సర్పంచ్ తౌడ బాల్‌లక్ష్మి, ఎంపీటీసీ కోమటిరెడ్డి రాధా మనోహర్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర శర్మ ఎంపీవో నరేందర్ రెడ్డిలతో కలిసి దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు పరీక్షలు చేయించున్నవారికి అవసరమైన మందలు, అద్దాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. కంటి వెలుగు స్పెషల్ ఆఫీసర్, తిమ్మాపూర్ పీహెచ్సి వైద్య అధికారి భార్గవి, వైద్య సిబ్బంది, బల్వంతాపూర్ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫామాయిల్ తోట పెంపకానికి ముందుకొచ్చిన వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తురు. అందులో భాగంగా రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రభుత్వం తరుపున రాయితీలను అందిస్తున్నారు. కాగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేట జిల్లా రైతుల కోసం ఫామాయిల్ శుద్ధి కర్మాగారాన్ని నంగునూరు మండలంలో ఏర్పాటు చేశారు. కాగా మంత్రి హరీశ్‌రావు కూడా ఎల్లవేళలా రైతుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ అధికారులతో, ప్రజా ప్రతినిధులతో విస్తృతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రతీసారి కాన్ఫరెన్స్ కాల్ ద్వారా సలహాలు, సూచనలతో రైతులను ప్రోత్సాహిస్తున్నారు. దీంతో మండలంలో రైతులు ఫామాయిల్ తోటల పెంపకం చేపడుతున్నారు. అందులో భాగంగా గురువారం నంగునూరు గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం వైస్ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి హాజరై గ్రామానికి చెందిన వల్లపురెడ్డి వంశీధర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఫామాయిల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బాలాజీ ,సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ రేకులపల్లి వెంకట్ రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ సూదిరెడ్డి రాంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ,బీఆర్ఎస్ నాయకులు రచ్చ సిద్దు, నంగునూరు రెడ్డి సంఘం అధ్యక్షులు వల్లపురెడ్డి రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని మసిరెడ్డి తాండా ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు ప్రోగ్రాంను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో లాంచనంగా మొదలుపెట్టిన కంటి వెలుగును ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. కంటి సమస్యలతో బాధపడే వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునే స్తోమత ఉండదు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని సమస్యలు ఉన్నవారు అద్దాలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ నాను నాయక్, డాక్టర్ గౌతమి కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్, వెంకటలక్ష్మి హెచ్ఈ, కొమురయ్య హెల్త్ అసిస్టెంట్, ఉప సర్పంచ్ జాటోత్ రవి నాయక్, వార్డు మెంబర్ మాలోతు మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ బోడ రాజు, అంగన్వాడి టీచర్ రాంబాయి, ఏఎన్ఎం, మంజుల, జ్యోతి, ఆశాలు మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దామరకుంటను సందర్శించిన జాతీయ జలశక్తి అభియాన్ బృందం

నవతెలంగాణ-మర్కుక్

జాతీయ జలశక్తి అవార్డులో భాగంగా గ్రౌండ్ ట్రూటింగ్ కోసం సైంటిస్ట్ (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ కమీషన్) కిరుతిక, ఎడిరెస్మా ఎస్ పిళ్లై, సైంటిస్ట్ జాతీయ జలశక్తి అభియాన్ బృందం మండల పరిదిలోని దామరకుంట గ్రామాన్ని గురువారం సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో చేపట్టిన పెర్కోలేషన్ ట్యాంకులు, ఎంఐ ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు, ప్లాంటేషన్, హార్టికల్చర్, కూరగాయల పంటలను పరిశీలించి.. తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నమన్నారు. ఎంపీటీసి రాజమైన కృష్ణ యాదవ్, సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, వార్డు సభ్యులు, పీడీ, డ్రెడా, డీడీఎల్ డీడీవో, ఎంపీడీవో ప్రవీణ్ ఎంపీ వో రాజ లింగం, ఈసీ రాజు, ఏఈ ఇరిగేషన్ అభి లాష్, టీఏలు, పీఎస్‌లు, ఎఫ్ఏలు ,తదితరులున్నారు.



భారత జాతి సగర్వంగా చెప్పుకునే వీరుడు శివాజీ

నవతెలంగాణ-మిరుదొడ్డి

భారత జాతి సగర్వంగా చెప్పుకునే వీరుడు చత్రపతి శివాజీ అని ఛత్రపతి శివాజీ సేన సభ్యులు అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. భారత వీరత్వానికి ప్రతిగా నిలిచిన యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రవి, బాల్ రెడ్డి, బాగులు, శ్రీహరి, గోపాల్, యాదగిరి, నవీన్, ఉప్పలయ్య, కృష్ణ, కిషన్, నారాయణ, వెంకటేష్, స్వామి, కుమార్, శ్రీనివాస్, నరసింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.



విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు పోషకాహార సేవా

నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు ఉదయపు పోషకాహార సేవను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు రాజు, హరిబాబు, అమరేందర్ తదితరులు మాట్లాడుతూ.. 'మానవ సేవయే మాధవసేవ' అని చెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులకు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక నెలకు సరిపడా ఉదయపు పోషకాహార పానీయ సేవను పంపిణీ చేశామన్నారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. నూనె కుమార్, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి ,పద్మ రామ చంద్రం, శంకరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రజలకు మేలు

- 135 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ
- ఆశయ సాధన కోసం రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నమ్మి 3వ సారి మోసపోవద్దు
- మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా

నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర సాధన కోసం యువత చేసిన ప్రాణత్యాగాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీదని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో 8 రోజుల పాదయాత్ర అనంతరం మండల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో భారత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి 60 ఏండ్ల కల సహకారం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఇచ్చిన మాట కోసం కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్ర ప్రదేశ్ నష్టపోతామని తెలిసి కూడా మాటకోసమే నిలిచిన 135 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. మన దగ్గర ఉన్న ఆయుధం ఓటు ఒక్కటే అని మనలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వాలకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. ఓటును అమ్ముకుంటే రేపటి తరానికి మోసం చేసిన వాళ్ళం అవుతామన్నారు. భూమిలేని నిరుపేదల కోసం భూ సంస్కరణలు తీసుకు వచ్చింది, భూమి పంపిణీ చేసిన చరిత్ర ఇందిరమ్మ, కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంతానికి సేవ చేయాలనే, నిస్వార్థపరుడు ఒక గొప్ప నాయకుడు ముత్యం రెడ్డి అని గుర్తు చేశారు. ఆయన తనయుడు శ్రీనివాస్ రెడ్డి కోసం మనమందరం ఆలోచన చేయాలన్నారు. భూమి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, భార్య భర్తలకు పెన్షన్లు, మహిళలకు రుణాలు ఇచ్చిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కుటుంబ పాలన అమలవుతున్నదని ఆరోపించారు. ఆనాడు సర్కారు భూములిస్తే ధరణి పేరుతో భూములు గుంజుకున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని అన్నారు. మంచి సేవాగుణం ఉన్న ముత్యమన్న తనయుడు శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం మీరంతా ఆలోచన చేయాలన్నారు. అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేసే నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకట స్వామి, పూజల హరికృష్ణ, భవాని రెడ్డి, జిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

శ్రీ చాముండేశ్వరి గురు దత్త పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధి లోని దొమ్మాట గ్రామంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయాలని ట్రస్ట్ డైరెక్టర్ కొడకండ్ల శ్రీరామ వరుణ్ శర్మ, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పూజిత వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దొమ్మాటలో 11, 12, 13, 14. తేదీలలో నిర్వహించే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వివిధ గ్రామాలకు సంబంధించిన క్రికెట్ టీములకు లాటరీ ద్వారా డ్రా తీశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, దొమ్మాట ఉప సర్పంచ్ ఈదన్న గారి సింహాచలం, వార్డు సభ్యులు కనకయ్య ,నర్సింలు, ఏతఅ సంతోష్ కుమార్, వివిధ గ్రామాల క్రికెట్ టీం కెప్టెన్లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కలాలి స్వామి గౌడ్ 2015 సంవత్సరంలో అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ. 5 లక్షల చెక్కును గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మృతుని భార్య కలాలి రాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి సర్పంచ్ చిత్తరిగౌడ్ ఏఎంసి డైరెక్టర్ నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజన దేవి



నవతెలంగాణ-మిరుదొడ్డి : కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజన దేవి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో కంటి వెలుగు ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆశ వర్కర్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరసన దీక్ష

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

మండలంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు మండలంలోని 16 గ్రామాలలో 8 రోజులపాటు పాదయాత్ర చేసి మండల సమస్యలు తెలుసుకున్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేశాయని, అర్హులైన వారికి పెన్షన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు రాకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ప్రజల అవసరాల నిమిత్తం మండలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకుండా పోయిందని, విద్యార్థులు చదువులకోసం స్కూళ్ళు, కళాశాలలకు వెళ్లడానికి సైతం రవాణా సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పరిస్థితి చూస్తే మరీ అధ్వాన్నంగా ఉందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండలంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రైతులకు లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ భవాని రెడ్డి,సిద్దిపేట, గజ్వేల్ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, కొంగారి నర్సింలు, విజయపాల్ రెడ్డి, ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, మహి పాల్ రెడ్డి, ఐఎన్టియుసి దుబ్బాక ఇంచార్జ్ బాల మల్లు,రామస్వామి,భూపాల్ రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ సాంస్కృతిక కళాబృందం ఆట,పాటలతో అందరిని అలరించాయి.



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీసీ కార్పొరేషన్ ఈడీ సరోజ

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ సరోజ కోరారు.గురువారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.18 ఏళ్లకు పైబడిన వారందరూ ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. యువకులు కంటి సమస్యలపై చిన్న చూపు చూడవద్దని, అందరూ పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, డా.రాధాకిషన్, డా. కిరణ్మయి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు, సూపర్ వైజర్ శ్యామల, హెల్త్ అసిస్టెంట్ నక్క రాములు, కార్యదర్శి నర్సింగరావు, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, ఏఎన్ఎం లక్ష్మీ,అంగన్వాడీ టీచర్లు వీణా, జ్యోతి, స్వప్న, ఆశా కార్యకర్తలు శారదా, రాజకల, సునందా, వినోద, యాదమ్మ భాగ్యలక్ష్మి విఆర్ఎలు స్వామి, వెంకటేశం, కనకయ్య తదితరులు ఉన్నారు.



మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలి

కలెక్టర్‌కు 14 మంది కౌన్సిల్ సభ్యుల వినతి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళిపై అవిశ్వాసం పెట్టాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు 14 మంది గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు వినతిపత్రం అందించారు. మున్సిపల్‌లో మొత్తం 20 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా ఇందులో 14 మంది సభ్యులు గంగిశెట్టి చందన, దుంబాల లక్ష్మి, శ్యామల, అర్చన, వరలక్ష్మి, సహిన, బాలమణి, శిరీష, రజిత, విద్యారాణి, బాలేష్, కూరకుల శ్రీనివాస్, అత్తిలి శ్రీనివాస్. రోహలు సంతకం చేసి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పై అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమ వార్డుల్లో ఎలాంటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కలెక్టర్‌కు ఇచ్చిన వినపత్రంలో పేర్కొన్నారు. సభ్యులు గోపాల్ రెడ్డి, బొగ్గుల చందు, భాగ్యలక్ష్మి వైస్ చైర్మన్ జకీర్‌లు సంతకం చేయకుండా అవిశ్వాసానికి దూరంగా ఉన్నారు.



ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్

పిఆర్టీయూ మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో 52వ పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దామర కుంట ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ మాట్లాడుతూ సామాల యాదగిరి 1971 ఫిబ్రవరి -9 రోజున పంచాయితీ రాజ్ టీచర్స్ కోసం స్థాపించారన్నారు. ఇదే రోజు ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర శాఖ చెప్పినట్లుగానే బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ ఇప్పించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టీయూ సంఘమని తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నారెడ్డి రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మకుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యన్. లక్ష్మీ నారాయణ, రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు, షబోద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు వైఎస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కేశవరెడ్డి, అన్నపూర్ణ, తదితరులున్నారు.



పశువుల పాకకి శంకుస్థాపన

నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం ధర్మారం గ్రామంలో పెంద్లి లింగారెడ్డికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పశువుల పాక మంజూరు అయింది. గురువారం సర్పంచ్ కుసలత మధుకర్ రెడ్డి పశువుల పాకకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడి రైతు పశువుల పాకను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

